జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా
పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 222 | హైదరాబాద్, జూన్ 03 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00






## తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో...
# కేంద్రానికి కేసీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: నగరంలోని పబ్లిక్‌గార్డెన్స్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం... కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల తెలంగాణ అనేక రకాలుగా నష్టపోయిందన్నారు. కొత్త రాష్ట్రానికి అదనపు నిధులు ఇవ్వాలని అనేకసార్లు ప్రధానిని అడిగినా ఫలితం లేదని అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన న్యాయ పరమైన నిధులపై కేంద్రం కోత విధించిందని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్రం దారుణంగా విఫలం అయిందన్నారు. రైతాంగ సమస్యలపై కేంద్ర మంత్రులు హేళనగా మాట్లాడారని చెప్పారు. దేశంలో రైతులు బిక్షగాళ్ళు కాదని... రైతులతో పెట్టుకోవద్దని కేసీఆర్ మరోసారి కేంద్రాన్ని ముఖ్యమంత్రి హెచ్చరించారు. రాష్ట్రాలను బలహీన పరచాలని చూస్తే సహించేది లేదన్నారు. తెలంగాణలో ఐటిఐఆర్ రాకుండా కేంద్ర అడ్డు పడిందని తెలిపారు. బయ్యారం స్టీల్, కాజీపేట పేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయంలో తీరని అన్యాయం చేసిందని అన్నారు. నియోజకవర్గాలను డీలిమిట్ చేయాలని పునర్వ్యవస్తీకరణ చట్టంలో ఉన్నా కావాలనే కాలయాపన చేస్తోందని వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారత విద్యార్థుల కోసం కేంద్రనికి లేఖ రాసినట్లు తెలిపారు. ఎఫ్ఆర్బీఎంకు లోబడే కేంద్రాన్ని అప్పులు అడిగినట్లు తెలిపారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన వివక్ష పాటిస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణ వల్ల తెలంగాణ ఐదేళ్లలో 25వేల కోట్లు నష్టపోవాల్సి వచ్చిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణకు గుదిబండలా కేంద్ర వైఖరి...దేశంలో బలమైన కేంద్రం.. బలహీన రాష్ట్రాలు అనేలా పాలన ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్రాల హక్కుల హననం పరాకాష్టకు చేరిందన్నారు. రాష్ట్రాలను కేంద్రం ఆర్థికంగా బలహీనపరిచే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. రాష్ట్రాల ఆర్థిక స్వేచ్ఛను దెబ్బతీస్తున్నారని తెలిపారు. హైకోర్టును విభజించకుండా ఐదేళు తాత్సారం చేసిందని మండిపడ్డారు. తెలంగాణకు కేంద్ర వైఖరి గుదిబండలా మారిందన్నారు. రాష్ట్రాలపై ఆంక్షలను కేంద్రం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. దేశానికి ఒక సామూహిక లక్ష్యం లేకుండా పోయిందన్నారు. దేశాన్ని నడిపించటంలో వైఫల్యం ఎవరిదని ప్రశ్నించారు. ఐదేళ్లకోసారి జరిగే అధికార మార్పిడి ముఖ్యంకాదని... సమస్యలకు పరిష్కారం చూపే ప్రగతిశీల ఎజెండా కావాలని అన్నారు. దేశానికి నూతన గమ్యాన్ని నిర్వచించాలని... దేశంలో గుణాత్మక మార్పు రావాలని కేసీఆర్ ఆకాంక్షించారు. అంతకుముందు తెలంగాణ అమర వీరుల స్థూపానికి సీఎం కేసీఆర్ నివాళులు అర్పించారు.

# న్యాయ వ్యవస్థ ఏ ఒక్కరి ప్రయోజనం కోసమో పని చేయదు :ఎన్వీ రమణ




హైదరాబాద్ : న్యాయ వ్యవస్థ ఏ ఒక్కరి ప్రయోజనం కోసమో పని చేయదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ స్పష్టం చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అనునిత్యం రాజ్యాంగబద్ధంగా నిబద్ధతతో పని చేస్తోందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. తెలంగాణ హైకోర్టు ప్రాంగణం నుంచి కొత్త జిల్లాల కోర్టులను వర్చువల్ విధానంలో ప్రారంభించిన అనంతరం జస్టిస్ ఎన్వీ రమణ ప్రసంగించారు. న్యాయవ్యవస్థపై అవగాహన లేని వారికి కొన్ని సూచనలు చేస్తున్నానని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కొందరు కోర్టు తీర్పులకు వక్ర భాష్యాలు చెప్తున్నారు. ఉన్నతస్థాయిలో ఉన్నవారిపై అభాండాలు వేయడం సరికాదన్నారు. న్యాయ వ్యవస్థ ఏ ఒక్కరి ప్రయోజనం కోసమో పని చేయదని చురకలంటించారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అనునిత్యం రాజ్యాంగబద్ధంగా నిబద్ధతతో పని చేస్తోందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. వ్యవస్థను చక్కబెట్టుకోలేని కొందరు కోర్టులను తప్పుబట్టడం సరికాదు. సమాజం, ప్రజలందరి సంక్షేమమే న్యాయవ్యవస్థకు ముఖ్యమని చెప్పారు. పరిధులు దాటి మాట్లాడితే రాజ్యాంగపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిధులు దాటనంత వరకు న్యాయవ్యవస్థకు అందరూ మిత్రులే అని స్పష్టం చేశారు. పరిధులు దాటిన వారిని ఉపేక్షించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్యం నిలబడాలంటే న్యాయవ్యవస్థ చాలా ముఖ్యమని చెప్పారు. నిష్పక్షపాత, బలమైన, స్వేచ్ఛాయుత న్యాయవ్యవస్థ అవసరం అని సీజేఐ అభిప్రాయపడ్డారు.


**న్యాయవ్యవస్థలో తెలంగాణ యావత్ దేశానికి ఆదర్శం**

న్యాయవ్యవస్థలో తెలంగాణ యావత్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్రావతరణ దినోత్సవ శుభాకాంక్షలను హృదయపూర్వంగా తెలుపుతున్నాని చెప్పారు. తెలంగాణను సాధించిన ఉద్యమకారులకు, మేధావులకు, ప్రత్యేకించి న్యాయవాదులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కొత్త రాష్ట్రం ఎన్నో సందేహాలు, చర్చల మధ్య ఆవిర్భవించింది. అన్ని సందేహాలను పటాపంచల్ అయ్యాయి. రాష్ట్రాభివృద్ధికి న్యాయశాఖ అభివృద్ధికి కూడా ముఖ్యమని సీఎం గ్రహించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎన్వీ రమణ పేర్కొన్నారు.

**న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి..**

న్యాయ వ్యవస్థ ప్రజలకు చేరువ కావాలనే ఉద్దేశంతో తాను సంవత్సర కాలం నుంచి భారత ప్రధాన న్యయామూర్తిగా శాయశక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు. న్యాయ వ్యవస్థ ప్రజల కోసం పని (మిగతా 2లో..)

# రానున్న మూడు రోజులు భగ భగలే..



అమరావతి, : రానున్న మూడు రోజులు రాష్ట్రంలో ఎండలు మండనున్నట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. శుక్రవారం అల్లూరిసీతారామరాజు, తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, పశ్చిమగోదావరి, ఏలూరు,ఎన్టీఆర్, కృష్ణా,గుంటూరు,పల్నాడు, బాపట్ల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 46 సెంటీగ్రేడ్ 47 డిగ్రీల ల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, పార్వతీపురంమన్యం, శ్రీకాకుళం,విజయనగరం, అనకాపల్లి, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములునెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 43 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావొచ్చని, విశాఖపట్నం, వైఎస్సార్, చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి,నంద్యాల, కర్నూలు, జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 40 నుంచి 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. ఈనెల 4వ తేదీ శనివారం అల్లూరిసీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, పార్వతీపురంమన్యం, విజయనగరం, కోనసీమ, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 43 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావొచ్చని శ్రీకాకుళం, అనకాపల్లి, విశాఖపట్నం,తిరుపతి, చిత్తూరు, (మిగతా 2లో..)


# గృహ వినియోగదారులకిచ్చే ఎల్పీజీ సిలిండర్‌పై రాయితీ ఎత్తివేత



న్యూఢిల్లీ: గృహ వినియోగదారులకిచ్చే ఎల్పీజీ సిలిండర్‌పై కేంద్రం రాయితీ ఎత్తివేసింది. ఈ మేరకు కేంద్రం ప్రకటన విడుదల చేసింది. పీఎం ఉజ్వల్ యోజన గ్యాస్ సిలిండర్‌దారులకు మాత్రమే ఇకపై రాయితీ ఉంటుందని తెలిపింది. ఉజ్వల్ యోజన సిలిండర్లకు కేంద్రం ఇటీవలే రూ.200 రాయితీ ప్రకటించింది.


# కశ్మీర్ లో పరిస్థితిపై అమిత్ షా అత్యవసర భేటీ

**1989లో చేసిన తప్పులే మళ్లీ చేస్తున్నారు–అక్బరుద్దీన్ ఒవైసీ**




కశ్మీర్ : కశ్మీర్ లో తాజా పరిస్థితిపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అత్యవసరంగా భేటీ అయ్యారు. ఈ మేరకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తో సమావేశం నిర్వహించారు. టార్గెట్ కిల్లింగ్స్ పై చర్చ జరిపారు. కాగా కశ్మీర్ పండిట్లపై దాడిని ఖండించారు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ..కశ్మీర్ లో పరిస్థితులకు కేంద్రమే కారణం అని ఆరోపించారు. 1989లో చేసిన తప్పులే మళ్లీ చేస్తున్నారన్నారు. సినిమాలు కాదు ప్రమోట్ చేసేది..దేశాన్ని పాలించండని అన్నారు. కేంద్రం ఆధీనంలోనే కశ్మీర్ ఉందన్నారు. మరి దాడులు ఎలా జరుగుతున్నాయని నిలదీశారు ఒవైసీ..

# మంత్రి మల్లారెడ్డికి షాకిచ్చిన టీఆర్ఎస్..!



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాజకీయాల్లో నిన్న మొన్నటి వరకు మంత్రి మల్లారెడ్డినే హాట్ టాపిక్. మల్లారెడ్డి వర్సెస్ రేవంత్ రెడ్డి ఎపిసోడ్ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. రెడ్ల సింహ గర్జన సభలో మంత్రి మల్లారెడ్డిపై దాడిజరగడం తీవ్ర దుమారం రేపింది. ఆ ఘటన వెనక పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఉన్నారని.. తన హత్యకు కుట్ర పన్నారని స్వయంగా మల్లారెడ్డి ప్రెస్ మీట్ పెట్టిమరీ ఆరోపణలు గుప్పించారు. ఆ తర్వాత.. ఈ ఇష్యూ చాలా పెద్దదవుతుందని అందరూ అనుకున్నారు. కానీ అనూహ్యంగా సైలెంట్ అయిపోయింది. మల్లారెడ్డిపై జరిగిన దాడి ఘటనపై టీఆర్ఎస్ నేతలెవరూ పెద్దగా స్పందించలేదు. ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు కూడా మాట్లాడకపోవడం.. ఇప్పుడు చర్చనీయాంశమైంది.మే 29న హైదరాబాద్ శివారులోని ఘట్?కేసర్?లో రెడ్ల సింహగర్జన సభ జరిగిన విషయం తెలిసిందే. ఆ సభలో మాట్లాడిన మల్లారెడ్డి.. రెడ్ల గురించి కాకుండా.. పదే పదే సీఎం కేసీఆర్‌పై ప్రశంసలు కురిపించడంపై.. సభకు హాజరైన కొంత మంది అభ్యంతరం వ్యక్తం చేశారు. రెడ్డి కార్పొరేషన్? ఏర్పాటు చేయించలేకపోయారని నిలదీశారు. ఈ క్రమంలోనే మల్లారెడ్డి తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేసి, స్టేజి దిగి వెళ్లిపోయారు. అక్కడి నుంచి వెళ్లిపోతున్న సమయంలో ఆయన కారుపై కుర్చీలు, రాళ్లు, వాటర్ బాటిళ్లను విసిరారు. సీఎం కేసీఆర్, మంత్రులపై సోషల్ మీడియాలో కామెంట్ చేసినా సీరియస్‌గా తీసుకునే ప్రభుత్వం.. మంత్రిపై బహిరంగంగా ఇంత దాడి జరిగినా సైలెంట్‌గా ఉంది.



## న్యాయ వ్యవస్థ ఏ ఒక్కరి ప్రయోజనం కోసమో పని చేయదు :ఎన్వీ రమణ

(మొదటి పేజీ తరువాయి)

చేస్తుందని, దాని పట్ల విశ్వాసం కలిగించాలని, అవగాహన పెంచాలని, సమాజంలో ఆరోగ్యవంతమైన చర్చ జరగాలని ఈ ఏడాది వివిధ ప్రాంతాల్లో పర్యటించి.. తెలియజేశానని చెప్పారు. ఈ క్రమంలోనే ప్రజలకు న్యాయ వ్యవస్థ చేరువ ఉండాలనే ఉద్దేశంతో కొత్త కోర్టులను ప్రారంభించుకుంటున్నామని సీజేఐ పేర్కొన్నారు.

**తెలంగాణ ఒక కొత్త అధ్యాయానికి తెర తీసింది..**

దేశ న్యాయవ్యవస్థలో తెలంగాణ ఒక కొత్త అధ్యాయానికి తెర తీసింది అని సీజేఐ ఎన్వీ రమణ ప్రశంసించారు. పరిపాలన వికేంద్రీకరణతో పాటు న్యాయ సేవల వికేంద్రీకరణలో కూడా తొలి అడుగు వేయడం శుభ పరిణామం అన్నారు. న్యాయం ప్రజల వద్దకు చేరేలా ఒక అపూర్వ కార్యక్రమానికి సిద్ధమయ్యాను. ఇందుకు తెలుగువాడిగా గౌరవిస్తున్నాను. నేటితో 13 జ్యుడీషియల్ యూనిట్లు ఏకంగా 35 జ్యుడీషియల్ యూనిట్లుగా మారనున్నాయి. దేశంలో ఇంత భారీ స్థాయిలో జిల్లా న్యాయ వ్యవస్థ వికేంద్రీకరణ జరగడం ఇదే మొదటిసారి. నాడు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ పరిపాలన సంస్కరణలను తీసుకొచ్చి మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు. దాని తర్వాత పెద్ద ఎత్తున తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద సంస్కరణ ఇవాళ న్యాయవ్యవస్థలో జరిగింది. ఈ అవకాశాన్ని కక్షిదారులు, న్యాయవాదులు వినియోగించుకోవాలని ఎన్వీ రమణ సూచించారు.

## రానున్న మూడు రోజులు భగ భగలే..

(మొదటి పేజీ తరువాయి)

అన్నమయ్య,అనంతపురం, శ్రీసత్యసాయి,నంద్యాల,కర్నూలు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 40 నుంచి 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది..5వ తేదీ ఆదివారం. అల్లూరిసీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 44 నుంచి -46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, విజయనగరం, పార్వతీపురంమన్యం, కోనసీమ, కాకినాడ తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, తిరుపతి, చిత్తూరు, వైఎస్సార్, అన్నమయ్య,అనంతపురం, శ్రీసత్యసాయి, నంద్యాల, కర్నూలు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 40 నుంచి 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావొచ్చని, శ్రీకాకుళం, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 37 నుంచి 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ బి.ఆర్.ఒ అంబేద్కర్ తెలిపారు. ప్రజలు వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి క్షా (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్), ఇంట్లో తయారుచేసుకునే పానీయాలైన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు త్రాగాలి,వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నేలకొండపల్లిలో పొంగులేటి పర్యటన



పాలేరు జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం : నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్ మాతృమూర్తి అన్నపూర్ణమ్మను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఖమ్మం మాజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో పిడమర్తి రవి, బేబి స్వర్ణకుమారి, తుల్లూరి బ్రహ్మయ్య, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు,గంజికుంట్ల వెంకన్న, బట్ట పోతుల కిరణ్,తదితరులు పాల్గొన్నారు

## మోటార్ సైకిల్ ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు



బోనకల్, జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని కృష్ణ వైన్స్ వద్ద గురువారం జరిగిన రెండు మోటార్ సైకిళ్ళు ఢీ కొన్న ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే వైరా మండల కేంద్రానికి చెందిన కుంచపు శ్రీకాంత్ తన చెల్లెలు పల్లపు నందిని ని తీసుకొని మోటార్ సైకిల్ పై వైరా నుంచి తమ స్వగ్రామమైన కృష్ణాజిల్లా చిల్లకల్లు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బోనకల్ గ్రామం దాటిన తర్వాత కృష్ణ వైన్స్ నుంచి మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన మదాసు పాలు ఒక్కసారిగా వేగంగా వస్తూ బోనకల్, జగ్గయ్యపేట ప్రధాన రహదారి పైకి వస్తూ రోడ్డుపై వెళ్తున్న శ్రీకాంత్ మోటార్ సైకిల్ ని ఢీకొట్టాడు. దీంతో నందిని చేయి విరగ గా శ్రీకాంత్ తలకు గాయాలయ్యాయి. అనంతరం ఇరువర్గాలు గ్రామపచాయతీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఇరువర్గాలకు ఘర్షణ జరిగింది. ఇదే సమయంలో రావినూతల గ్రామానికి చెందిన కొంతమంది బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో ఈ ఘర్షణ మరింత ముదిరింది. బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు పోషించిన పాత్రకు ప్రత్యేక స్థానం: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, జూన్2, ప్రజాపాలన:తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రజలను చైతన్యం చేయడంలో కవులు పోషించిన పాత్రకు ప్రత్యేక స్థానం ఉందని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర 8వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావుతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ స్ఫూర్తి అంశంపై కవి సమ్మేళన కార్యక్రమంలో 90 మంది కవులు సందర్భోచిత కవితా వచనాలను వినిపించారు. తెలంగాణ ఉద్యమ ప్రాశస్త్యం, పోరుబాటలో జిల్లా ప్రజలు పోషించిన పాత్ర గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అవతరణ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎంతో గొప్పదైన తెలంగాణ భాషా సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని సాహితీవేత్తలు దశదిశలా చాటి జిల్లా ప్రతిష్టను ఇనుమడింప జేయాలని అన్నారు. అనంతరం 90 మంది కవులను శాలువా, ప్రశంసా పత్రంతో సన్మానించి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కవులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 5వ విడత పల్లె ప్రగతి కార్యక్రమంలో రసాభాస.. కుర్చీలతో యుద్ధం



మధిర ప్రజాపాలన ప్రతినిధి : మధిర మండల ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన 5 విడత పల్లే ప్రగతి కార్యక్రమంలో రసాభాస చేసిన సర్పంచులు పల్లే ప్రగతి సమావేశాన్ని బహిష్కరించారు పల్లె ప్రగతి అని హడావుడి చేసిన అధికారులు పల్లే ప్రగతికి ప్రత్యేక నిధులు ఇవ్వకుండా ..గత పల్లె ప్రగతి లో అభివృద్ధి చేసిన పనులు కు నిధులు ఇవ్వకుండా మళ్ళీ ఇప్పుడు 5 విడత పల్లె ప్రగతి అభివృద్ధి పనులు చేయాలి అని సర్పంచ్ లపై వత్తిడి తెస్తున్నారు..గత పల్లె ప్రగతి లో చేపట్టిన వైకుంఠం దామం,రైతు వేదికలు, ఇంకుడు గుంతలు,సీసీ రోడ్లు, హరిత హారం అని హడావుడి చేసి కనీసం వాటి ట్రీ గార్డ్ కి కూడా నిధులు ఇవ్వకుండా.. సర్పంచులు అప్పులు చేసి సొంత డబ్బులు ఖర్చు పెట్టి, భార్యల పుస్తెల తాడులు కూదవపెట్టి చేసిన పనులకు నిధులు ఇవ్వకుండానే మళ్ళీ 5 విడత అభివృద్ధి పనులు నిధులు ఇవ్వకుండా పనులు చేయ మనడం ఎంత వరకు సబబు అని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు....పల్లే ప్రగతి సమావేశాన్ని బహిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవసర్పంచ్లు మల్లవరం సర్పంచ్ ఉపేంద్రా ,సైదల్లి పురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, జలిముడి సర్పంచ్ ప్రభాకర్ ,రొంపిమల్ల సర్పంచ్ మదార్ , చిలుకూరు సర్పంచ్ సంధ్య రాణి, దేశినేని పాలెం సర్పంచ్ ఝాన్సి కిరణ్, బయ్యారం సర్పంచ్ ప్రకాశమ్మ , అలినగరం సర్పంచ్ బోస్ యేలాద్రి మహాదేవ పురం సర్పంచ్ బంగారమ్మ మొదలగువారు బహిష్కరించారు

## యెల్లమ్మ ఆలయ ఉద్యోగి అంజమ్మ పదవీ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ పరివార్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):బల్కంపేట్ రేణుక యెల్లమ్మ దేవస్థానం లో దాదాపు నాలుగు దశాబ్దాలు దిగువ స్థాయి ఉద్యోగిగా సేవలు అందించి నేడు పదవీ విరమణ చేస్తున్న శ్రీమతి అంజమ్మను బీజేపీ పరివార్ సభ్యులు యేచన్ సురేష్, తాళ్ల జైహింద్ గౌడ్, చరణ్ సింగ్, పొలిమేర సంతోష్ కుమార్, రాజు గౌడ్, అమర్నాథ్, మరియు ఆలయ సిబ్బంది అర్చకులు శ్రీను చారి, మణిశర్మ, స్థానికంగా మరియు సిబ్బంది కరుణ, లావణ్య, అరుణ్, పరశురాం, నాగరాజు, జ్యోతి, నరసింహ, శీను,అందుబాటులో ఉన్న ఇతర సభ్యులు ఆమెను దుశాలువాతో ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక సిబ్బంది పదవీ విరమనానంతరం ఆమె రేణుక యెల్లమ్మ తల్లి కృపాకటాక్షాలతో సంపూర్ణారోగ్యంతో శేష జీవితం గడపాలని ఆశీర్వదించారు. అనంతరం బీజేపీ పరివార్ సభ్యులు మాట్లాడుతూ గత నలభై సంవత్సరాలుగా అంజమ్మ ఎంతో క్రమశిక్షణ పాటిస్తూ తన విధులను త్రికరణశుద్ధితో నిర్వహించడాన్ని గుర్తు చేసుకుని ఆమెను ప్రశంసించారు

## జాతీయ ఎన్జీ వో ఎస్, జే ఏ సి జిల్లా కో ఆర్డినటర్గా ఉస్మాన్ పాషా నియామకం



బెల్లంపల్లి జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి: జాతీయ ఎన్ జి ఓ ఎస్, జెఏసి మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ గా బెల్లంపల్లి పట్టణానికి చెందిన తాజ్ బాబా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ఉస్మాన్ పాషా ను నియమించినట్లు, జాతీయ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ముడుపు రామ్ ప్రసాద్ తెలిపారు.గురువారం మంచిర్యాల పట్టణంలోని వెలుగు ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. అనంతరం ఉస్మాన్ పాషా మాట్లాడుతూ జాతీయ ఎన్జీవో, జె ఏ సి కి, జిల్లా కో ఆర్డినటర్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తను చేసే సేవ కార్యక్రమాలను వార్తాపత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా మరియు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం జరగడం వల్ల తనకు ఈ గుర్తింపు వచ్చిందని, ఈరోజు జాతీయ స్థాయిలో పదహారు రాష్ట్రాలలో తమ శాఖలను నడుపుతున్న జాతీయ సంస్థ కు మంచిర్యాల జిల్లా కో ఆర్డినేటర్ గా భాద్యతలు అప్పగించినందుకు, కారణమైన ప్రతి ఒక్క మీడియా మిత్రులకు, పత్రికా విలేకరులకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్వచ్ఛంద సంస్థ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినటర్ రహీం, జిల్లా తాజ్ బాబా సేవాసమితి సభ్యుడు బాబా ఖాన్, జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్ శ్రీనివాసరావు..



తల్లాడ, జూన్ 2 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ మండలం పరిధిలోని నూతనకల్లు గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉపాధి కూలీలకు గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు గురువారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పిలుపు మేరకు ఆయన పంపిణీ చేసిన మజ్జిగ ప్యాకెట్లను కూలీలకు అందించినట్లు తెలిపారు. ఎండవేడిమికి కూలీలు అనేక అవస్థలు పడుతున్నారని, దీనిని గుర్తించి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆయన పంపిన ప్యాకెట్లను కూలీలకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, సెక్రెటరీ ఇజాజ్, శెట్టిపల్లి చంద్రయ్య, ఉపసర్పంచ్ సీతారాములు, కళ్యాణపు వెంకటయ్య, కళ్యాణపు శీను, పలువురు నాయకులు పాల్గొన్నారు.లి

## క్రీడా మైదానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్



జగిత్యాల, జూన్ 02 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల తాటిపల్లి గ్రామంలో క్రీడా మైదానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్ . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రత్నమాల శంకర్, ఎంపీపీ రాజేంద్రప్రసాద్, జెడ్పీ వైస్ చైర్మన్ హారిచరన్ రావు, ఉప సర్పంచ్ గణేష్ ,ఎంపీటీసీ శ్రీనివాస్, వార్డు సభ్యులు, అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాయికల్, జూన్ 02 (ప్రజాపాలన ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాయికల్ ఇంచార్జ్ పూదరిఅరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా, ఈ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం మిగులు రాష్ట్రంగా ఉన్నటువంటి తెలంగాణని అప్పుల రాష్ట్రంగా తయారుచేసి రాష్ట్ర ప్రజలపై భారం మోపుతున్న కేసీఆర్ ప్రభుత్వం, ఈ రాష్ట్ర ప్రభుత్వంవారియొక్క స్వలాభంకొరకు ప్రజలపై పన్నులభారం మోపుతూ,రాష్ట్ర ప్రజల ఆర్థిక మూలాలను దెబ్బతీస్తున్న తెలంగాణప్రభుత్వం అనిఆమె తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కల్లేడ ధర్మపురి జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శులు కుంబోజి రవి,బొడగం శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు కునారపు భూమేశ్, కడార్ల శ్రీనివాస్, మోసరపు శ్రీకాంత్, పట్టణ కార్యదర్శి సామల్లసతీష్ నేత, కొడిమ్యల రామకృష్ణ ,కైరం సుదర్శన్, తోకలశంకర్ సీనియర్ నాయకులు కుర్మామల్లారెడ్డి ,ఆసరి మల్లేష్, సింగనిసతీష్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు చిలివేరిప్రవీణ్, ప్రదీప్ నరేష్,రవి, కిషోర్,గణేష్ నరేందర్,శ్రీనివాస్ గౌడ్, వెంకటాద్రి,గౌతం,అజై, తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు వచ్చినప్పుడే ఈ.ఎం.ఐ లు మినహాయించుకునే సౌకర్యం కల్పించాలని టి.వై.ఎం.ఎస్.ఈ.యు. రాష్ట్ర శాఖ వినతి: వేల్పుల స్వామి యాదవ్



రాయికల్, జూన్ 02 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో గల ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులందరికి ఇంతకుముందు ప్రతీ నెల 01 తేదీన జీతాలు తమతమ ఎకౌంట్లలో జమఅయ్యేవని, కాని కొన్నినెలల క్రితంనుండి ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క నెల ఒక్కొక్క తారీఖున జీతాలు జమ అవుతున్నాయని, ఏ జిల్లాకు ఏ తేదిన జీతం జమ అవుతుందో తెలియని అయోమయంలో ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మికులు వున్నారని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వేతన జీవులుగా, వేతనం ఆధారంగా చాలా మంది వివిధ బ్యాంకుల లో హౌసింగ్, పర్సనల్, వెహికల్,తదితర వివిధ రకాలలోన్స్ తీసుకుని అట్టి బ్యాంకుల నిబంధనల మేరకు ఈ.ఎం.ఐ మినహాయింపుకు ప్రతీ నెల ఒకటి నుండి పది మధ్యన తేదిలు సెలెక్ట్ చేసుకొని వున్నారని, కాని కొన్ని అనివార్య కారణాల వలన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఒకటో తేదిన అన్ని జిల్లాలకు జీతాలు జమ చేయడంలేదని, దీనితో చాలా మంది రుణగ్రహీతలకు చెక్ బౌన్స్ కావడం, అపరాధ రుసుంలు పడటం, సిబిల్ స్కోర్ పడిపోవటం జరుగుతుందని వాపోతున్నారు.ఈ నేపథ్యంలో వేటతన జీవులైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మికుల ఇట్టి సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారి ఈ.ఎం.ఐ తేదీల లోగా జీతాలు రానట్లయితే అటువంటి వారి చెక్ బౌన్స్ కాకుండా, సిబిల్ స్కోర్ పడిపోకుండా, అపరాధ రుసుము వసూలు చెయ్యకుండా, ఈ.ఎం.ఐ.తేదీల తర్వాత జీతాలు వచ్చినప్పుడు మాత్రమే ఈ.ఎం.ఐ. మినహాయించుకునే విధంగా సౌకర్యాలు కల్పిస్తూ అన్ని బ్యాంకులకు తగు ఆదేశాలు జారీ చేసి తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులందరికి న్యాయం చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ కు తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పక్షాన ప్రాతినిధ్యం పంపినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తాండూరు పట్టణంలో తాండూర్ నియోజకవర్గంలో జాతీయ జెండాలను ఉదయం ఎగరవేశారు పలు తాండూర్ మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ చైర్మన్ స్వప్న జాతీయ జెండాను ఎగరవేశారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దీప నరసింహులు జెండాను ఎగరవేశారు. నియోజకవర్గంలోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించి ఎన్ని సంవత్సరాలు అయితుందిమండలాల్లో నియోజకవర్గ నాయకులు అధికారులు ఆయా మండలాల నాయకులు అధికారులు జెండాను ఎగరవేశారు. తెలంగాణను ప్రజలు మాత్రం తప్పకుండా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి అధికార పార్టీ నాయకులు ఉందని వారి సందర్భంగా ప్రసంగించారు.

# మండలానికో టివి ఛానెల్ యజమాని

# అంబేద్కర్ టివి (మాస్టర్ కి టీవీ ) ఛానల్ లక్ష్యం....

### పేద, ధనిక తారతమ్యం లేకుండా బహుజనులను యజమానులుగా చేస్తున్న ఏకైక ఛానల్ అంబేద్కర్ టీవీ (మాస్టర్ కీ టీవీ) ఛానల్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ టీవీ (మాస్టర్ కీ టివి)ఛానల్ మండల ప్రాంతాలలో సైతం పేద, ధనిక తారతమ్యం లేకుండా బహుజనులను యజమానులుగా చేస్తున్నది. మండలం పరిధిలోని గ్రామాల్లో ఉన్న బహుజన సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి అన్ని బహుజన సంఘాల సభ్యులను అంబేద్కర్ టివి (మాస్టర్ కీ టివి) ఛానల్ లో భాగస్వాములను చేయగల వారు అదే మండలానికి యజమానులుగా మారే అవకాశం ఛానల్ యాజమాన్యం కల్పిస్తుంది. శాటిలైట్ ఛానల్ గా మారుతున్న అంబేద్కర్ టీవీ (మాస్టర్ కీ టీవీ)ఛానల్ ఒక్కో షేర్ వెయ్యి రూపాయల చొప్పున పది షేర్లతో ప్రతీ ఒక్కరిని ఛానల్ లో భాగస్వాములను చేస్తూ, కనీసం 50 మందిని భాగస్వాములను చేయించడం ద్వారా సదరు వ్యక్తి ఆ ఏరియా కు ఛానల్ యజమానిగా మారనున్నాడు. తెలంగాణ రాష్ట్రం లో మొత్తం 33 జిల్లాలు,594 మండలాలు ఉండగా 594 మండలాలలో 594 మంది యజమానులు, ఆంధ్ర లో మొత్తం 679 మండలాలు వెరసి రెండు తెలుగు రాష్ట్రాలలో మొత్తం 1273 మండలాలలో అంతే మందిని యజమానులను చేయడం అంబేద్కర్ టీవీ (మాస్టర్ కి టీవీ )ఛానల్ లక్ష్యంగా పనిచేస్తుంది. తద్వారా బహుజనుల సమస్యలను ఎత్తి చూపుతూ, బహుజనాభివృద్ధికి బాటలు వేస్తూ సదరు బహుజనుడికి నాయకుడిగా ఎదిగే అవకాశాన్ని అంబేద్కర్ టివి (మాస్టర్ కి టీవీ) ఛానల్ కల్పించడం విశేషం. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకోవాలని మన బహుజన ఛానల్ ను అభివృద్ధి చేసే బాధ్యత మనదే అన్నది అంబేద్కర్ టీవీ (మాస్టర్ కీ టీవీ) ఛానల్ ఆశయం. షేర్లు తీసుకున్న వారు వారి షేర్లను 2025-26లో అమ్ముకునే అవకాశం కల్పిస్తుంది అంబేద్కర్ టీవీ (మాస్టర్ కీ టీవీ) ఛానల్. బహుజనుల సమస్యలను ఏ మీడియా చూపించే స్థితిలో లేకపోవడం మన సమస్యలను మన మీడియా లో పరిష్కారం అయ్యే వరకు చూపించుకొనే సదవకాశం మాస్టర్ కీ అంబేద్కర్ టివి (మాస్టర్ కీ టీవీ) ఛానల్ ద్వారా దొరుకుతుంది. ఇది ఒక్క మండలానికే పరిమితం కాక అసెంబ్లీ, జిల్లా, పార్లమెంట్ నియోజకవర్గం వరకు బహుజనులు నాయకులు గా, యజమానులు గా మారే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అంబేద్కర్ టీవీ (మాస్టర్ కీ టీవీ ) ఛానల్. బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేస్తున్న అంబేద్కర్ టివి (మాస్టర్ కీ టీవీ) ఛానల్ రాబోయే రోజుల్లో భారతదేశంలోనే ఒక ప్రత్యేకమైన భూమిక పోషించబోతుందనడంలో ఎటువంటి సందేహము లేదని అంబేద్కర్ టీవీ (మాస్టర్ కీ టీవీ) ఛానల్ చైర్మన్ డాక్టర్ కటికలశివ భాగ్యరావు IRSvrs ఓ ప్రకటనలో తెలిపారు.

## శ్రీ దివ్య షిరిడి సాయిబాబా మందిరము నందు సాయి ప్రసాదం అన్నప్రసాదం వితరణ



మధిర జూన్ 2 రూరల్ ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోగురువారం నాడు శ్రీ దివ్య శిరిడి సాయిబాబా మందిరం నందు దాతల సహకారంతో గురువారం,జ్యేష్ట మాసంశ్రీ దివ్య షిర్డీ సాయిబాబాదేవాలయం మందిరము నందు సాయి ప్రసాదం దాతలు నల్లగట్ల రాంబాబు ధర్మపత్ని కృష్ణవేణి కుమార్తె వినీలబండారు సందీప్ కుమార్ ధర్మపత్ని మౌనికచలవాది అప్పారావు శ్రీనుచే అన్న ప్రసాదం వితరణ చేసినారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ప్రతిగురువారం నాడు సాయి మందిరంలో సాయి అన్న ప్రసాదం కార్యక్రమం చేయటం వల్ల బాబా దీవెనలు అందరికీ ఉండాలని అందులోసాయి కృప పాత్రలు అవుతావ్ అని వారు తెలిపారు ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా శ్రీ దివ్య షిరిడిసాయి బాబా మందిర్ కమిటీ చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గురువారం దాతల సహకారంతో అన్న ప్రసాదం ఉంటుందని అదే రోజు సాయంత్రం పల్లకి సేవ భజన ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ దివ్య షిరిడి సాయిబాబా భక్తులు, నిత్య సేవకులు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు

## పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాల, జూన్ 02 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరుపాక్షి గార్డెన్లో 5వ విడత పల్లె ప్రగ్రతి 4వ విడత పట్టణ ప్రగతి జిల్లా స్థాయి సన్నాహక సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న సంక్షేమ శాఖ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు డా.సంజయ్ కుమార్, విద్యాసాగర్ రావు, సుంకె రవి శంకర్ ,జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్, జిల్లా కలెక్టర్ జి. రవి, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, రైతుబందు జిల్లా అధ్యక్షులు వెంకట్ రావు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మున్సిపల్ చైర్మెన్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏసీపి కి ఉత్తమ సేవా పథకం

### అందించిన రామగుండం పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి



బెల్లంపల్లి జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా, ఉత్తమ సేవలను అందించినందుకు గాను ఇచ్చే సేవా పథకాలను, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 39 మంది పోలీసు సిబ్బందికి, అధికారులకు, ఉత్తమ సేవా పథకాలను రామగుండం కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి గురువారం అందించారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏసీపీ గా పనిచేస్తున్న పోలీస్ అధికారి, ఎడ్ల మహేష్, కమిట్మెంట్తో, విధినిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, క్రమశిక్షణతో, పని చేస్తున్నందుకు ఉత్తమ అధికారి గా, గుర్తించి సేవా పథకాన్ని అందించామని రామగుండం పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, డీసీ అరుణ కుమారి, మున్సిపల్ అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి, జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, వేముల సంతోష్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి ఎదుల కొండల్ రెడ్డి,ఆన్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్రఆవిర్భావదినోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం , జూన్ 02 (ప్రజాపాలన ప్రతినిధి): మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మహేశ్వర్, జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూఅమరవీరుల త్యాగఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. అలాగే మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు జాజాల భీమేశ్వరి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. మరియు వర్ష కొండ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ దొంతుల శ్యామల జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, నాయకులు దొంతుల తుక్కారం, సల్కం నర్సయ్య, హై స్కూల్ హెచ్ఎం గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, ప్రేమ్ కుమార్, పర్రె రమేష్ , సల్వాల రమేష్ , దశరథ్ మరియు అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



బెల్లంపల్లి జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బెల్లంపల్లిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుర్గం చిన్నయ్య పతాకావిష్కరణ చేయగా, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ జక్కుల శ్వేతా, బెల్లంపల్లి శాఖ గ్రంథాలయంలో మంచిర్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో రిటైర్డ్ టీచర్ వెంకటయ్య, టీబీజికేఎస్ కార్యాలయంలో గెల్లి రాజలింగు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గొమాస శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కంకటి శ్రీనివాస్, బిజెపి పార్టీ నాయకులు స్థానిక పాతబస్టాండ్ వద్ద పట్టణ అధ్యక్షుడు కోడి రమేష్ పతాకావిష్కరణ చేయగా, సిపిఐ కార్యాలయంలో సీనియర్ నాయకుడు ఆడెపు రాజమౌళి, ఒకటో వార్డు లో వార్డ్ కౌన్సిలర్ సూరం సంగీత బాణేష్, వారి అనుచరులు, జే ఏ సి సభ్యులతో కలిసి జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బెల్లంపల్లి మున్సిపాలిటీ లోని ఎనిమిదవ వార్డులో, మరియు.కాసిపేట మండలం ముత్యం పల్లి లో, బెల్లంపల్లి మండలం చాకేపల్లి లో, కన్నాల గ్రామాల్లో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాల్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తోంగల సత్యనారాయణ, చైర్ పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్ పర్సన్ సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ జంపాల రజిత, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జెడ్ పి టి సిలు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్రఆవిర్భావదినోత్సవ వేడుకలు



రాయికల్, జూన్ 02 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాయికల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దిలీప్ నాయక్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూఅమరవీరుల త్యాగఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. అలాగే మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రాయికల్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు లౌడియాసంధ్యారాణి సురేంద్రనాయక్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. మరియు రాయికల్ పురపాలక సంఘ కార్యాలయంలో చైర్మన్ మోరహనుమాన్లు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం పురపాలక సంఘం చైర్మన్ మాట్లాడుతూ 2014 జూన్ 02 వ తేదీన తెలంగాణరాష్ట్రం ఆవిర్భవించినది, ఎందరో అమరవీరులత్యాగాల ఫలితంగా మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ఎం.పి.డి.ఓ. గంగుల సంతోష్ కుమార్, మండల రెవెన్యూ సిబ్బంది,మునిసిపల్ కార్యాలయ సిబ్బంది, రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానం ను ప్రారంభించిన “ఎమ్మెల్యే,” ఎంపీపీ



అశ్వారావుపేట (ప్రజా పాలన ప్రతినిధి)అశ్వారావుపేట మండలం బచ్చు వారి గూడెం గ్రామం, అచ్యుతాపురం గ్రామ పంచాయతీలలో మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేపట్టిన ప్రతి గ్రామానికి క్రీడా మైదానం ఉండాలి అనే ఉద్దేశంతో యార్పటూ చేసిన క్రిడా మైదానాలను అచ్యుతాపురం గ్రామంలోని క్రీడామైదానం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు , బచ్చు వారి గూడెం గ్రామ పంచాయతీలోని క్రీడా మైదానాన్ని అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జల్లిపల్లి శ్రీరామమూర్తి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో లో జడ్పీటీసీ చిన్నంశెట్టి వరలక్ష్మి, వైస్ ఎంపీపీ ఫణీంద్ర సర్పంచ్ గంగాభవాని, ఎట్ల నాగలక్ష్మి, ఎంపీటీసీలు తిరుపతిరావు కాసాని దుర్గ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, ఉపాధ్యక్షులు బండారి శ్రీను, ఉప సర్పంచ్ రమేష్, ఎంపీడీవో విద్యాధర రావు, ఎంపీడీవో సీతారామరాజు ఎండిఓ కార్యాలయం సిబ్బంది సెక్రటరీలు, మరియు పార్టీ పెద్దలు, టిఆర్ఎస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్క్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 03, జూన్ 2022

## కార్మిక వలసలు ఉభయతారకం

పంజాబ్ ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్ని తన తప్పును సరిదిద్దుకున్నారు. బిహారీ వలస కార్మికుల గురించి ఆయన చేసిన అవహేళనాత్మక వ్యాఖ్యలను పంజాబ్ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో చన్ని తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. అమెరికా ప్రభుత్వం హెచ్ 1 బి వీసాల సంఖ్యను తగ్గించేందుకు సంల్పించినప్పుడు కూడా ఇలాగే జరిగింది. అమెరికన్ల ఒత్తిడి మూలంగా వాషింగ్టన్ పాలకులు ఆ సంకల్పాన్ని విరమించుకున్నారు. బాగా అభివృద్ధి చెందిన దేశాలన్నీ నిపుణ వలస కార్మికులకు సాదర స్వాగతం పలుకుతున్నాయి. నైపుణ్యం లేని కార్మికుల వలసలు కూడా ఆతిథేయి ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన మేలు చేస్తాయి. అభివృద్ధి చెందిన దేశాలకు ప్రత్యేక నైపుణ్యాలు లేని కార్మికుల వలసల వల్ల ఆ సంపన్న దేశాల ప్రజలు అధునాతన నైపుణ్యాలు అవసరమైన కార్యకలాపాలలో నిమగ్నం కాగలుగుతున్నారు. ఉదాహరణకు బిహార్ నుంచి పంజాబ్‌కు వలస వచ్చిన అనిపుణ కార్మికులు ట్రాక్టర్ డ్రైవర్లుగా, పంటకోత, నూర్పిడి, ఇతర కాయకష్టం పనులు చేస్తున్నారు. దీనివల్ల నవీన నైపుణ్యాలు గల పంజాబ్ రైతులు మార్కెట్లో ఆయా పంటల ధరలు మొదలైన అంశాలపై తమ దృష్టిని కేంద్రీకరించగలుగుతున్నారు. నవీన వ్యవసాయ నైపుణ్యాలు అంతగా లేని కార్మికుల వలసల వల్ల పంజాబ్ రైతులు మరో ప్రయోజనం పొందుతున్నారు. మరింత భూ విస్తీర్ణంలో విస్తృతంగా వివిధ పంటలు సాగు చేయగలుగుతున్నారు. సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో దిగుబడులూ పెరిగి రైతులు లబ్ధి పొందుతున్నారు. వలసవచ్చిన శ్రామికులు, రైతుల కంటే ఎక్కువగా పొలాలు దున్నడం, నాట్లు వేయడం, కోతలు, నూర్పిడి పనులు చేయగలుగుతారు. మరో ప్రయోజనమేమిటంటే ఆతిథేయి రాష్ట్రంలో వ్యవసాయ కూలీ రేట్లు తగ్గిపోతాయి. కార్మిక వలసలు వారిని సరఫరా చేసే రాష్ట్రం లేదా దేశానికి కూడా పలు ప్రయోజనాలను సమకూర్చుతాయి. నిరుద్యోగం తగ్గిపోతుంది. బిహార్‌లో నేడు వ్యవసాయ కార్మికుని దినసరి వేతనం రూ. 400గా ఉంది. రాష్ట్రానికి చెందిన వ్యవసాయకూలీలు అత్యధిక సంఖ్యలో పంజాబ్ మొదలైన రాష్ట్రాలకు వలస వెళ్ళడం వల్ల కార్మికుల లభ్యత తగ్గిపోయింది. తత్ఫలితంగా బిహార్‌లో ఉన్నవారికి కూలీ రేట్లు పెరిగాయి. మరి కార్మికులు వలసపోకపోతే వారు పెద్ద సంఖ్యలో రాష్ట్రంలోనే అందుబాటులో ఉండగలుగుతారు. అప్పుడు వారి కూలీరేట్లు అనివార్యంగా రూ. 400 నుంచి రూ. 300కి తగ్గిపోతాయి. వలస కార్మికులు స్వదేశం లేదా స్వరాష్ట్రంలోని తమ కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి పెద్ద మొత్తాల్లో లేదా ఎంతో కొంత డబ్బును పంపడం పరిపాటి. ఉదాహరణకు కేరళ ఆర్థిక వ్యవస్థ చాలవరకు ఇలాగే గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కార్మికుల నుంచి అందుతున్న డబ్బుపైన ఆధారపడి ఉంది. కార్మికుల వలసలు ఆతిథేయి రాష్ట్రం/ దేశానికే కాకుండా వారిని సరఫరా చేస్తున్న రాష్ట్రాలు, దేశాలకు కూడా ఇతోధిక లబ్ధిని సమకూరుస్తున్నాయి. ఈ కారణం వల్లే చన్ని తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవడం అనివార్యమయింది. మహారాష్ట్ర ప్రజలు మహారాష్ట్ర నవ నిర్మాణ్ సమితి నాయకుడు రాజ్ థాకరేను ఆదరించకపోవడానికి కూడా వలస వచ్చిన వారి పట్ల ఆయన వ్యతిరేకతే కారణమని స్పష్టంగా చెప్పక తప్పదు.

వలస కార్మికులతో ఆతిథేయి దేశ ప్రాథమిక సదుపాయాలపై అనివార్యంగా అదనపు భారం పడుతుంది. దీనివల్ల ఆతిథేయి రాష్ట్రాల ప్రభుత్వాలపై ఆర్థిక భారం పెరుగుతుంది. అయితే ఆయా సదుపాయాల మెరుగుదల, అభివృద్ధికి అయ్యే వ్యయం, వలస కార్మికుల వల్ల సమకూరుతున్న లబ్ధితో పోల్చినప్పుడు చాలా తక్కువేనని చెప్పవచ్చు. పంజాబ్ ఆర్థిక వ్యవస్థే ఇందుకొక నిదర్శనం. ఒక వైపరీత్యం ఏమిటంటే ఇతోధిక లబ్ధి సమకూరుస్తున్నప్పటికీ స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం వలస కార్మికుల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం జరుగుతోంది. భావోద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా రాజకీయవేత్తలు స్వార్థ ప్రయోజనాలు సాధించుకోవడానికి ప్రయత్నించవచ్చుగానీ అది ఆతిథేయి రాష్ట్రాల ప్రజల శ్రేయస్సుకు ఎంతమాత్రం దోహదం చేయదు. సాధారణ కార్మికుల విషయం అటుంచి విద్యాధికుల వలసలు తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. బిహార్‌కు చెందిన అనేక మంది ఐఏఎస్ అధికారులు ఢిల్లీలో గృహాలు నిర్మించుకుని, శాశ్వతంగా ఢిల్లీలో స్థిరపడుతున్నారు. దీనివల్ల వారి సేవలు స్వరాష్ట్రానికి కొరవడుతున్నాయి. బిహార్ అభివృద్ధికి నష్టం జరుగుతోంది. అదే విధంగా ఇంజనీరింగ్ పట్టభద్రులు మన దేశం నుంచి అమెరికాకు వలసపోవడం పరిపాటిగా ఉంది. ఈ వలసల వల్ల మనం అనేక విధాలుగా చాలా నష్టపోతున్నాం. మరి ఈ మేధో వలసలను అరికట్టడం ఎలా? కార్మికులను సరఫరా చేసే రాష్ట్రాలలో పాలనా పరిస్థితులు సక్రమంగా లేకపోవడం వల్లే ఈ వలసలు అనివార్యమవుతున్నాయి. బిహార్‌కు చెందిన ఒక వ్యాపారి సూరత్‌కు వలసపోయి అక్కడ ఒక జౌళి ఫ్యాక్టరీని నెలకొల్పుతాడు. కార్మికులు కూడా బిహార్ నుంచి సూరత్‌కు వలసపోయి ఆ వ్యాపారి ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో పని చేస్తుంటారు. అలా ఫ్యాక్టరీ యజమాని, కార్మికులు ఇరువురూ బిహార్‌కు చెందినవారు. మరి ఇదే కృషిని వారు బిహార్‌లో ఎందుకు చేయలేకపోయారు? సూరత్‌కు ఎందుకు రావలసివచ్చింది? బిహార్‌లో పరిపాలన సక్రమంగా లేకపోవడం వల్లనే అని చెప్పక తప్పదు. అక్కడి బ్యూరాక్రసీ వ్యాపారవేత్తలకు అనుకూలంగా వ్యవహరించి రాష్ట్రానికి మేలు చేయడానికి బదులు, వారి నుంచి స్వార్థానికి డబ్బు గుంజుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యమివ్వడం పరిపాటి. తత్కారణంగానే బిహారీల వలసలు. పరిష్కారమేమిటి? కార్మికులను సరఫరా చేసే రాష్ట్రాలలో పరిపాలనా పరిస్థితులను మెరుగుపరచడమే. వ్యాపారవేత్తలు, నిపుణ కార్మికులు స్వరాష్ట్రంలోనే ఉండేలా పాలనా వ్యవస్థలను తీర్చిదిద్ది సుపరిపాలనను అందించాలి. అప్పుడే కార్మికులు, పారిశ్రామికవేత్తలు రాష్ట్రాభివృద్ధికి దోహదం చేయగలుగుతారు. తమ పాలన అధ్వాన్నంగా ఉన్నప్పుడు వలసలను వ్యతిరేకించడం వల్ల కార్మికులను సరఫరా చేసే రాష్ట్రాలకు ఎటువంటి ప్రయోజనం సమకూరదు. రాష్ట్రాభివృద్ధికి దోహదం జరగదు. ఈ వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని వలసలను మనం స్వాగతించాలి. పాలనా పరిస్థితులను విధిగా మెరుగుపరచాలి. అప్పుడు మాత్రమే ఆర్థికాభివృద్ధి, ప్రజాసంక్షేమం సుసాధ్యమవుతాయి.

# అంటరాని వారికే మహా అంటరాని వారు డాక్టర్ అంబేడ్కర్: ఎస్.ఎస్.డి

ఈ మధ్య బాబా సాహెబ్ జయంతి నిర్వహించేటప్పుడు బాబాసాహెబ్ కేవలం ఎస్సీ,ఎస్టీలకే కాదు డాక్టర్ అంబేడ్కర్ అందరివాడు అనే అనే ప్రధాన ట్యాగ్ లైను, ప్రతిచోటా వినపడుతుంది. దేశంలోని వివిధ కుల సమూహాలు వారు అనుసరించే భావజాలం ప్రకారమే, ఏ నాయకుడిని రోడ్డుమీద వరకే బహిరంగంగా ఉంచాలి, ఏ నాయకుడి విగ్రహాన్ని తమ నివాస ప్రాంతాల్లో ప్రతిష్టించాలి, సామాజిక మార్పుకి కారణమైన ఏ వ్యక్తిని మనం సొంతం చేసుకొని మన ఇంటి హాలులో ప్రతిష్టించుకోవాలో, మనం నిత్యం ఉపయోగించే సెల్ఫోన్లో వాల్ పేపర్ మన జీవితాన్ని బాగు చేసిన వారి ఫోటోను ఉంచుకొనటానికి, సామాజిక మార్పుకి కారణమైన వారిని ప్రకటించుకుంటానికి, మనస్ఫూర్తిగా ఇష్టపడటం లేదు. బ్రాహ్మణీయ భావజాలం, వివిధ మతాల విశ్వాసాలను గుడ్డిగా అనుసరించే వారు, ఆరు నూరైనా, నూరు ఆరైనా ఎటువంటి పరిస్థితులలో కనీసం బహిరంగ ప్రదేశాలలో గాని, ఆధిపత్య కులాలు తమ నివసించే ప్రాంతాలలో గాని, తమ గృహాలలో, లేక తమ సెల్ ఫోన్ వాల్ పేపర్స్ లో తమ్ము విశ్వసించి, ఆరాధించి, నమ్మే, బ్రాహ్మణీయ భావజాలం ప్రకారం తమ గృహాలలో ఒక అంటరాని కులానికి చెందిన విశ్వ రత్న, విశ్వ జ్ఞాని, బోధిసత్వ బాబాసాహెబ్ ఫోటో కానీ లేక వారి విగ్రహాన్ని ససేమిరా వారి మనసుల్లో నింపుకున్న ఈ దేశపు భావజాలాన్ని కాని, పరాయి దేశపు భావజాలం ప్రకారం మనుస్మృతి ధర్మాన్ని తూచ తప్పకుండా పాటిస్తారు. వ్యక్తిగతంగా అది వారి తప్పు కాదు కానీ, వారు అనుసరించే కుల మతోన్మాద భావజాలం వల్లనే ఈ రకమైన వివక్షత నూటికి 99% జరుగుతూ ఉంటుంది. అన్ని సమాజాలలో మహా మనుషులు ఉంటారు ఆ కోవకు చెందిన వారే గౌరవ వై. చైతన్య మురళి, ముద్రగడ పద్మనాభం లాంటి చాలామంది ఉండవచ్చు, అది కాదనలేని సత్యం. భారత రాజ్యాంగం ప్రకారం బోధిసత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కేవలం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు మాత్రమే పూర్తిగా హక్కులు ఇవ్వలేదు. వారు వివక్షతలకు వ్యతిరేకమైన మహా జ్ఞాన సంపన్నుడు. ఈ కాలపు బోధిసత్వుడు చదువును ఒక హక్కుగా, ప్రాతినిధ్యం ఒక హక్కుగా, ఓటును ఒక హక్కుగా, దేశంలోని సుమారు 6000 కులాలకు చెందిన అందరి మహిళలకు సంపూర్ణ హక్కులు రాజ్యాంగం ద్వారా ఇచ్చినారు. ఎందుకనగా వారు మహిళా పక్షపాతి. భారత రాజ్యాంగంలోని లిఖిత పూర్వకమైన అన్ని హక్కులు ఈ దేశంలోనీ సమస్త పౌరులకు చెందినవి తప్ప కేవలం ఎస్సీ ఎస్టీల కోసం మాత్రమే చెందినవి అని అపోహ ఎవరికైనా ఉంటే, ఒక్కసారి రాజ్యాంగాన్ని పఠించాల్సిన అవసరం ఉంది.

భారత రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రత్యేక హక్కులు లేవా?

అణిచివేయబడ్డ కులాలకు హక్కులు 100% ఉన్నాయి. ప్రాథమిక హక్కుల అధ్యాయములోనే సామాజికంగా విద్యాపరంగా వెనుకబాటుతనం కలిగిన వారికి ప్రత్యేకమైన హక్కులు ఇవ్వబడినవి. అవి భారత రాజ్యాంగం ఉన్నంతకాలం ప్రాథమిక హక్కుల అధ్యాయంలో ఉండటం వలన, వాటిని ఎవరు తొలగించలేరు, సవరించలేరు. ఈ ఒక్క కారణం చేతనే రాజ్యాంగం యొక్క పనిని సమీక్షించడానికి జాతీయ కమిషన్ జస్టిస్ మానేపల్లి నారాయణరావు వెంకటాచలయ్య కమీషన్అని కూడా పిలుస్తారు. అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోనిప్రభుత్వం22 ఫిబ్రవరి 2000నరాజ్యాంగానికి సాధ్యమైన సవరణలను సూచించడానికిఒక తీర్మానం ద్వారా ఏర్పాటు చేయబడింది. ఇది 2002లో తన నివేదికను సమర్పించింది. దీనిని ఈ దేశ మూలవాసులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటి కెసిఆర్ కూడా, ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో నడుస్తూ నీచమైన ఆలోచనలకు పాల్పడు తున్నాడు. కెసిఆర్ కు కూడా 'నరాలు' మూలవాసులు తప్పనిసరిగా తీస్తారు.

ఇంత విశ్వాస ఘాతుకం, అనైతికత భావం మూలవాసులకు ఎందుకు అబ్బినాయి?

మొదటి రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్, మెజెస్టి జార్జ్ నవంబర్ 12,1930న లండన్‌లోని రాయల్ గ్యాలరీ హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో ప్రధాన మంత్రి అధ్యక్షతన జరిగింది. ఫెడరల్ ప్రభుత్వ నిర్మాణం, సింధ్ మరియు వాయువ్య ఫ్రాంటియర్ ప్రావిన్సెస్ మైనారిటీల రక్షణ సేవలు, ప్రావిన్స్ రాజ్యాంగంపై చర్చించారు. సార్జెంట్ మేజర్ %వీ.ఖ.నా% గాంధీ భారత జాతీయ కాంగ్రెస్ తరపున శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించారు మరియు సమావేశానికి హాజరు కాలేదు. డాక్టర్ అంబేద్కర్, మహమ్మద్ అలీ జిన్నా, సర్ తేజ్ బహదూర్ సప్రు, శ్రీనివాస శాస్త్రి, సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్, పాల్ మరియు మీరాబెన్ భారతదేశం నుండి కీలకంగా పాల్గొన్నారు. లార్డ్ ఇర్విన్ వివాదాస్పద ప్రకటన చేస్తూ భారత్‌కు చివరికి ఆధిపత్యం కల్పించాలని ప్రకటించారు. డిసెంబరు 1929లో ఢిల్లీలో జరిగిన చర్చ తర్వాత, గాంధీ లండన్ సమావేశాలకు హాజరు కావడానికి నిరాకరించారు. చట్టం ప్రకారం వైస్రాయ్ గాంధీని అరెస్టు చేసి జైలుకు పంపాడు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, 1930లో దళితులను అణగారిన తరగతుల సంఘంగా ఏర్పాటు చేసిన దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలను డిమాండ్ చేస్తూ రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో మహాత్మా గాంధీతో ఘర్షణ పడ్డారు. అంబేద్కర్ డిమాండ్‌ను బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించడంతో గాంధీజీ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. కాంగ్రెస్ మరియు చాలా మంది వ్యాపార నాయకులు దీనిని బహిష్కరించగా, ముస్లిం లీగ్, హిందూ మహాసభ, లిబరల్స్ మరియు యువరాజులు దీనికి హాజరయ్యారు. సమావేశానికి ముందు, గాంధీ భారత జాతీయ కాంగ్రెస్ తరపున శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించారు మరియు సమావేశానికి హాజరు కాలేదు. గాంధీ సారధ్యంలోని హిందువులకు, డాక్టర్ అంబేద్కర్ సారధ్యంలో దళితులకు మధ్య జరిగిన 1932 పూనా ఒప్పంద విపలమే అమలాపురం దుర్ఘటన. పూనా ఫ్యాక్ట్ ఒప్పందం జరగకుండా పోయింటే, ఎస్సీ ఎస్టీలకు ఒక ప్రత్యేకమైన ప్రగతిశీల బుద్ధ దేశం ఏర్పడి ఉండేది. ప్రపంచంలో ఒక అగ్రదేశంగా పరిగణించబడేది. కారంచేడు, చుండూరు, లక్ష్మింపేట, అమలాపురం లాంటి కులమతోన్మాద దమనకాండలు జరిగి ఉండేవి కావు. ముఖ్యంగా దేశంలో గాంధీ బావజాలపు బిడ్డలు సుమారుగా ఎస్సీ, ఎస్టీ1100 మంది వివిధ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలు, 130 మంది పైగా ఎంపీలు పుట్టి ఉండేవారు కాదు. డాక్టర్ అంబేద్కర్ బిడ్డలుగా పుట్టుంటే ప్రతి దుర్మార్గాన్ని చట్టసభలలో ప్రతిఘటించే వారు. దేశ సంపదను లూటీ చేస్తుంటే, జాతీయ సంస్థలను ఆదాని, అంబానీ, టాటా లాంటి వారికి అమ్మి వేస్తుంటే నిశ్చేష్టులై, సోంబేరులుగా, దేబిరించుకుంటూ ఉండేవారు కాదు. గాంధీ అంటరానితనాన్ని సామాజిక సమస్యగా చూడగా, డాక్టర్ అంబేద్కర్ కులాన్ని మాస్టర్ 'కీ' గా రాజకీయంగా అర్థం చేసుకున్నారు. ఇది సెప్టెంబరు 19,1932, మరియు బొంబాయిలో ఉదయం తెల్లవారుజామున ప్రారంభమైంది, బనియా, బ్రాహ్మణులు ఇండియన్ మర్చంట్స్ ఛాంబర్ హాల్ ముందు వరండాలో కిక్కిరిసి ఉన్నారు. వారికి అత్యవసరమైన లక్ష్యమైన సార్జెంట్ మేజర్ మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ ప్రాణాలను రక్షించడం. వారికి కేవలం 24 గంటల కంటే తక్కువ సమయం ఉంది. దేశద్రోహ ఆరోపణలపై పూణేలోని ఎర్రవాడ జైలులో ఉన్న గాంధీకి మరియు భారత రాజ్యాంగాన్ని నడిపించే డాక్టర్ అంబేద్కర్‌కు మధ్య కొన్ని వారాలుగా ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. భారతదేశంలోని విస్తారమైన "అణగారిన కులాల" బహుజన జనాభా కోసం దమాషా ప్రాతినిధ్యం కోసం కొట్లాట. రెండవ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో సుదీర్ఘ చర్చల తర్వాత, బ్రిటీష్ ప్రభుత్వం ఆగష్టు 15,1932న ప్రత్యేక ఎన్నికలను అధికారికం చేసింది. వెంటనే, గాంధీ బహిరంగంగా ప్రత్యేక %నాజ,నా% ప్రత్యేక ఓటును, నియోజకవర్గాలను వ్యతిరేకించారు. అయితే ముస్లింలు, సిక్కులు, ఆంగ్లో ఇండియన్స్ (విదేశీ క్రిస్టియన్) కోసం ఎలాంటి నిబంధనలకు ఆయన అభ్యంతరం చెప్పలేదు. ఎందుకంటే తన మూలాలు మతవిశ్వాసాలలో ఉన్నవి. గాంధీ ఆగస్ట్ 18న అప్పటి బ్రిటీష్ ప్రధానమంత్రి రామ్‌సే మెక్‌డొనాల్డ్‌కి వ్రాసాడు. "నేను వ్యతిరేకించేది హిందూ మతం నుండి పరిమిత రూపంలో కూడా ఎస్సీఎస్టీలకు చట్టబద్ధమైన విభజనను ఒప్పుకోనని పునరుద్ఘాటించాడు. సెప్టెంబరు 9న, బ్రిటిష్ వారు తమ నిర్ణయాన్ని విరమించుకోవడానికి నిరాకరించారు. ఎప్పుడు నిరాహార దీక్షలతా సరిపెట్టే గాంధీ, ఎస్సీ ఎస్టీల హక్కులను నిరాకరించడానికి మొట్టమొదటిగా తన జీవితంలో ఆమరణ నిరాహార దీక్షకు పాల్పడ్డాడు. ఇప్పటి మాదిరిగానే అప్పట్లో కుల మతోన్మాద ధర్మాన్ని ప్రేరేపించడానికి, వ్యాప్తి చేయడానికి వార్తాపత్రికలు మను ధర్మాన్ని పాటించాయి. వార్తాపత్రికలు ఆయన ఆరోగ్యంపై, సాయిబాబా, జయలలిత టైపులో రోజువారీ బులెటిన్‌లను ప్రచురించాయి. గాంధీ ప్రత్యేక నియోజకవర్గాలకు వ్యతిరేకించడమే కావడమే కాకుండా, పూర్తిగా ఒప్పుకోలేదని తెలియజేసినప్పటికీ, కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్‌ను రాజీ పడవలసిందిగా కోరారు. రిజర్వ్ చేయబడిన సీట్ల కోసం "నేను నా ధర్మబద్ధమైన కర్తవ్యం నుండి తప్పించుకోను మరియు నన్ను ఉరితీసినప్పటికీ ప్రజల న్యాయమైన మరియు చట్టబద్ధమైన ప్రయోజనాల నిమిత్తం ద్రోహం చేయను" అని అంబేద్కర్, కాంగ్రెస్ నాయకులతో అన్నారు. ఉమ్మడి ఓటర్లతో తమ ప్రాథమిక సమస్య అయిన అణగారిన వర్గాలు అని పిలవబడే వారిని దోచుకోవడమేనని పునరుద్ఘాటించారు. కుల హిందువుల సంఖ్యాపరంగా ఆధిపత్యం ఉన్న నియోజకవర్గంలో స్వతంత్ర నాయకత్వం రాదు అని స్పష్టం చేశారు. గాంధీ ఆరోగ్యం క్షీణ దశకు చేరుకున్నప్పుడు, హిందూ నాయకులు రెండు అంచెల వ్యవస్థను ప్రతిపాదించారు. దళితులు మాత్రమే ఓటు వేసే ప్రాథమిక ఎన్నికలు మరియు ప్రతి ఒక్కరూ అర్హులయ్యే ద్వితీయ ఎన్నికలు. సెప్టెంబరు 22 ఉదయం డాక్టర్ అంబేద్కర్ పూణే వెళ్లి మధ్యాహ్నం గాంధీని కలిశారు. "నా సమాజానికి రాజకీయ అధికారం కావాలి. అది మా మనుగడకు అనివార్యమైనది అని గాంధీకి చెప్పాడు. సెప్టెంబర్ 23న చర్చలు విఫలమయ్యాయి. డాక్టర్ అంబేద్కర్ మరుసటి రోజు ఉదయం చర్చల్లోకి దూసుకెళ్లి గాంధీ కొడుకు తన తండ్రి చనిపోతున్నాడని అంబేద్కర్ ముందు కన్నీళ్లతో వేడుకున్నాడు. మహారాష్ట్రీయునిపై ఒత్తిడి పెరిగింది. అప్పటికే అనేక మంది చంపుతామని బెదిరింపులు వచ్చాయి. అన్ని ప్రధాన వార్తాపత్రికలు గాంధీకి మద్దతునిచ్చి, పూర్తిగా డాక్టర్ అంబేద్బర్‌ను వ్యతిరేకించాయి. ఒక్క పేపరు అంబేద్కర్ వెంట లేదు. గాంధీ జీవితం కోసం దళితులు రాజీ పడకుండా చూసినట్లయితే వారు అధిగమించలేని దురభిమానంతో అతని స్నేహితుడు మరియు తమిళ నాయకుడు %వీజ% రాజా ఎత్తి చూపడంతో అంబేద్కర్ చివరకు పశ్చాత్తాపం చెందారు. పూనా ఒప్పందంపై సెప్టెంబర్ 24 సాయంత్రం 5 గంటలకు 23 మంది సంతకాలు చేశారు. హిందువులు మరియు గాంధీ తరపున మదన్ మోహన్ మాలవ్య, ఘరాజ్ షా, సనా ఎజాజ్ మరియు అణగారిన వర్గాల తరపున డాక్టర్ అంబేద్కర్ సంతకం చేశారు. బ్రిటీష్ వారు ఇచ్చిన 80 సీట్లకు బదులు అణగారిన వర్గాలకు 148 సీట్లు వచ్చాయి. పూనా ఒప్పందం రెండు ఆలోచనల సంఘర్షణను సూచిస్తుంది. దళిత ప్రశ్నను సామాజిక సమస్యగా మాత్రమే కాకుండా రాజకీయ సమస్యగా చేసింది. అంబేద్కర్ తన రచనలు మరియు ప్రసంగాలలో, అణగారిన వర్గాలు అని పిలవబడే వారు సమాన భాగస్వాములు కాకపోతే రాజకీయ ప్రజాస్వామ్యానికి అర్థం లేదని నొక్కి చెప్పారు. హిందూమతం దాని పాపభరితమైన గతానికి స్వచ్ఛందంగా ప్రాయశ్చిత్తం చేసుకునే చివరి అవకాశాన్ని కోల్పోవద్దని నేను మిమ్మల్ని వేడుకుంటున్నాను. కుల హిందువుల మధ్య పనిచేసే అవకాశం నాకు ఇవ్వండి" అని అంబేద్కర్‌తో గాంధీ చెప్పాడు. ఎస్సీ ఎస్టీలు ఏ నిర్దిష్ట ప్రాంతంలో కేంద్రీకృతమై లేరు, కాబట్టి రిజర్వేషన్ల స్థానాల్లో మెజారిటీలో వారు మైనారిటీ ఓటర్లుగా ఉన్నారు. కులసహిత సమాజంలో, దళిత ఎంపీలు రాజీపడి అగ్రవర్ణాలను సంతోషంగా ఉంచాలని, అట్టడుగు వర్గాల కోసం నిజాయితీగా పని చేయలేరని దీని అర్థం. ఇటువంటి వ్యవస్థ దళితుల నిజమైన నాయకత్వాన్ని దోచుకుంటుంది మరియు నాయకులు ఎన్నుకోబడటానికి వారి పార్టీ ఓటు బ్యాంకుపై ఆధారపడటం వలన సంఘం నష్టపోతుంది. వారు స్వతంత్రంగా ఉండలేరు. డాక్టర్ అంబేద్కర్ కాంగ్రెస్ మరియు గాంధీ పట్ల ముఖ్యంగా రాజకీయ ప్రాతినిధ్య ప్రశ్నపై క్రమంగా భ్రమలు తొలగించుకున్నారు. గాంధీ మరణానికి ఒక సంవత్సరం ముందు %దీదీజ% ఇంటర్వ్యూలో చేదు నిజాన్ని బయట పెట్టారు. అంబేద్కర్ పూనా ఒప్పంద చర్చల సమయంలో గాంధీ యొక్క స్టాండ్‌ను ఒక రాజకీయ నాయకుడి "భారీ చమత్కారం"గా పేర్కొన్నాడు. "రాజకీయ నాయకుడిగా, అతను ఎప్పుడూ మహాత్ముడు కాదు. నేను ఆయనను మహాత్మా అని పిలవడానికి నిరాకరిస్తున్నాను" అని డాక్టర్ అంబేద్కర్ తెగేసి అన్నారు. క్యాస్ట్ హిందువులతో, వివిధ కుల సమూహాలుగా జీవించి ఉండటం వల్లనే ప్రతి రోజు ఎస్సీ ఎస్టీలు నిరంతరం వేదనకు, దోపిడీకి, లైంగిక దాడులకు, అవమానాలకు చీత్కారాలకు గురవుతున్నారు. ఒక్క పూనాఫ్యాక్ట్ ఒప్పంద విఫలమే, ఇన్ని అనర్థాలకు కారణం అయ్యాయి. పూనా ఫ్యాక్ట్ ఒప్పందంలో వచ్చినా ఎస్సీ ఎస్టీ ప్రజాప్రతినిధులు, తమ కులాలకు నిష్ప్రయోజకులుగా మారారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో సుమారుగా 30 రాజ్యాంగబద్ధమైన బహుజనుల స్కీములను వైసీపీ ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేస్తే కనీసం వాటిని పునరుద్ధరించటానికి ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి, వామపక్షాలు పూర్తిగా విఫలమయ్యాయి. దీనికి కారణం పూనా ఒప్పందంలో వచ్చిన ప్రజా ప్రతినిధులు తమ రాజకీయ పార్టీలపై ఏమాత్రం ఒత్తిడి చేయకపోవడమే ప్రధాన కారణం.



**బేతాళ సుదర్శనం, రాష్ట్ర అధ్యక్షులు**
**ఆలిండియా దళిత రైట్స్ ఫోరమ్.**
**భారతీయ బౌద్ధ మహాసభ,**
**సమతా సైనిక్ దళ్**

## క్రీడాకారులకు క్రీడామైదానం ప్రారంభించిన జడ్పిటిసి నిత్య నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం ఆగపల్లి గ్రామం లో క్రీడామైదానం పనులు ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి, మరియు ఎంపీపీ నర్మద, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోసుల జంగయ్య యాదవ్, మండల కో ఆప్షన్ సభ్యులు వాజిద్ బాయ్, ఉప సర్పంచ్ రఫిక్,తాళ్లపల్లి గూడా ఎంపీటీసీ సుకన్య, అధికారులు ఎమ్మార్వో కర్ర అనిత, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో తేజ్ సింగ్, పంచాయతీ సెక్రెటరీ అనిల్ గౌడ్, వార్డు మెంబర్లు శ్రీనివాస్, బాలకృష్ణ ,యాదమ్మ ,పద్మ, ప్రేమ లత, శ్రీ లక్ష్మి, యాదయ్య ,రాధమ్మ, మరియు నాయకులు ధనంజయ, రాజు,రవి,మహేందర్, గ్రామ పెద్దలు ,యువకులు , సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



జగిత్యాల, జూన్ 02 ( ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిదేండ్లు పూర్తిచేసుకొని 9 వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకొంటున్న శుభసందర్భంలో అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగాలతో సాధించుకొన్న తెలంగాణను అదే స్ఫూర్తితో నిర్మించుకొన్నామని, ముఖ్యమంత్రి కేసీఆర్ అధినాయకత్వంలో నేడు దేశానికే దిక్సూచిగా ప్రగతి ప్రస్థానాన్ని తెలంగాణ కొనసాగిస్తున్నదని చెప్పారు. అభివృద్ధిలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతూ బంగారు తెలంగాణగా రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో సుందర వరధరజన్, జిల్లా పశువైద్య సిబ్బంది, జెడ్పీ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం నందుతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మధిర జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మధిర తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ రాజేష్ జాతీయ జెండాను ఎగరవేశారు తాసిల్దార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. అనంతరం రాష్ట్ర అవతరణ వేడుకలు సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన తాసిల్దార్ ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ కార్పొరేటర్లు



వేడిపల్లి, జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను రామంతాపూర్ బిజెపి అధ్యక్షుడు బండారు వెంకట్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బీజేపీ కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్ రావు, కక్కిరేణి చేతన హరీష్ లు రామంతాపూర్ ప్రధాన రహదారిలో ఉన్న భరతమాత విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్,హబ్సిగూడ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ 2 జూన్ ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ డివిజన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాళ్కు జాతీయ జెండాను ఎగురవేశారు. డివిజన్ అకౌంట్స్ ఆఫీసర్ రవిందర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రావూరి రామారావు డివిజన్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మేడిపల్లి, జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్లోతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మేడిపల్లిలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్, కమిషనర్ పి.డా,,రామక్రిష్ణ రావు మరియు కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి జాతీయ పతాకాన్ని, తెరాస పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహానికి ,అమర వీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తదనంతరం మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో జాతీయ పతాకా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడే పోచయ్య, అనంత రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రాందాస్ గౌడ్, నాయకులు బండి సతీష్ గౌడ్, నిరంజన్ రెడ్డి, నిర్మల ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, హరిందర్ యాదవ్,సత్యనారాయణ, మహేందర్, మధు,శివరాజ్,రామలింగారెడ్డి, భాను,దీపక్,శ్రీనివాస్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలో క్రీడా ప్రాంగణాల ను ప్రారంభించిన జడ్పీ చైర్మన్



బోనకల్ ,జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా రావినూతల గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు.అనంతరం రాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన టువంటి గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ యువత క్రీడలు ఆడటం వలన పొందే లాభాలను, క్రీడల వలన శరీరంలో కండరాలు సరైన దిశలో ఎదురవుతాయని, యువత క్రీడల్లో ఆసక్తి కలిగి ఉండాలని తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని యువతలో ఏకాగ్రతను పెంపొందించేందుకు క్రీడలు తోడ్పడతాయని ఆటోలో ఉన్న సంతోషాన్ని వారు తప్పక తెలుసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రావూరి రాధిక, ఎంపీడీవో గొట్టిపాటి శ్రీదేవి, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, ఆర్ ఐ జి లక్ష్మణ్, రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, రాపల్లి సర్పంచ్ మందడపు తిరుమల రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, టిఆర్ఎస్ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, వేమూరి ప్రసాద్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు మూడవత్ సైదా, షేక్ సైదా, పెంటు సాహెబ్, మండలంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




కోరుట్ల, జూన్ 02 (ప్రజాపాలన ప్రతినిధి) : కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మాదాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను కోరుట్ల జడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్ మరియు జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి ఏదో రకంగా లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కృష్ణా రెడ్డి, ఉప సర్పంచ్ మల్ల రెడ్డి, సింగిల్విండో చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు, వివిధ సంఘాల పెద్ద మనుషులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మేకవనంపల్లి పిఏసిఎస్ లో ఎరువులు లభ్యం

### పిఏసిఎస్ చైర్మన్ పట్లోళ్ళ అంజిరెడ్డి




వికారాబాద్ బ్యూరో 0 2 జూన్ ప్రజా పాలన : మేకవనంపల్లి పిఏసిఎస్ లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని పిఏసిఎస్ చైర్మన్ పట్లోళ్ళ అంజిరెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మేకవనంపల్లిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ చేశామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు పరుస్తున్నారని స్పష్టం చేశారు. రైతుబంధు రైతు బీమా వంటి సంక్షేమ పథకాలతో పాటు నాణ్యమైన విత్తనాలు ఎరువులను అందిస్తున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. రైతులు అప్పుల పాలు కాకుండా ఉండేందుకు ఎకరాకు 10 వేల రూపాయలు పెట్టుబడి సాయం అందిస్తున్నారని గుర్తుచేశారు. రైతే రాజుగా చూడాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులకు ఎరువులతో పాటు త్వరలో కెసిసి క్రాప్ లోన్ కూడా అందజేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ లు, గ్రామ సర్పంచ్ శశిధర్ రెడ్డి. బ్యాంకు మేనేజర్ నారాయణ రెడ్డి, సిఈఓ బాలకృష్ణ, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కారించుకొని దళిత బంధు వాహనాల పంపిణీ



కోరుట్ల, జూన్ 02 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా మంజూరైన వాహనాలను గురువారం రోజున కోరుట్ల క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు యూసుఫ్నగర్కి చెందిన లబ్ధి దారులు అచ్చ యశోదమ్మ అందజేశారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత జాతి ని ధనవంతులు గా తయారు చేయడం కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ తోట నారాయణ, మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, వైస్ ఎంపీపీ చీటీ స్వరూప వెంకట్ రావు, యూసుఫ్ నగర్ ఎంపిటిసి గుగ్గిళ్ల ప్రియాంక సురేష్ గౌడ్, కొ ఆప్షన్ సభ్యులు కయ్యం, ఐలపూర్ ఎంపిటిసి బోడ గంగాధర్, పలువురు కౌన్సిలర్ లు పార్టీ నాయకులు ప్రశాంత్ గోపు, అచ్చ చంద్రశేఖర్, రఘు, సుదీర్, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



వికారాబాద్ బ్యూరో 02 జూన్ ప్రజా పాలన : నీళ్లు నిధులు నియామకాలు లక్ష్యంగా పోరాడి సాధించుకున్న రాష్ట్రానికి 8 వసంతాలు పూర్తయ్యాయి. గురువారం వికారాబాద్ మండల పరిధిలోని పీలారం, రాళ్ళచిట్టంపల్లి, పులుమద్ది, నారాయణపూర్ తదితర గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీలలో జెండాను గ్రామ సర్పంచులు కొంపల్లి భారతమ్మ నర్సిములు, ముష్ల యాస్మిన్ బేగం గౌస్, తిమ్మాపురం మాధవరెడ్డి, నారాయణపూర్ ప్రత్యేక అధికారి నాగరాజు జెండా కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. పల్లెలు పట్టణాలతో పోటీ పడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలతో దూసుకెళుతున్నాయి. పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు నిధులు సమకూరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం. ప్రతి పల్లెలో స్మశాన వాటిక పల్లె ప్రకృతి వనం గ్రామీణ క్రీడా ప్రాంగణం పారిశుద్ధ్యం ఇంటింటికి మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు వంటి పథకాలతో ప్రతి గ్రామం పరిఢవిల్లుతుంది.

## తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ పాలాభిషేకం నిర్వహించిన పాలేరు సేవాదళ్..



పాలేరు 2 ప్రజా పాలన ప్రతినిధి :తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళం కన్వీనర్ బచ్చల నాగరాజు ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ 60 యేండ్ల పోరాటం చేసి సోనియాగాంధీ తెలంగాణ ప్రజలు బాధలు ఎంతోమంది విద్యార్థులు బలిదానాలు చూడలేక ఇచ్చిన తెలంగాణలో ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది కానీ తెలంగాణ వచ్చాక ప్రజలకు ఎటువంటి మేలు జరగలేదు నిరుద్యోగులు నిరుద్యోగుల గానే ఉన్నారు రైతులు బడుగు బలహీన వర్గాలు ఇటువంటి లబ్ధి చేకూర్చే లేదని కేవలం కల్వకుంట్ల కుటుంబం తప్ప ఏ కుటుంబం బాగుపడలేదు కావున రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొరట్ల గూడెం ఎంపీటీసీ రేగురి వాసవి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు చోట బాబా, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, యాతకుల శ్రీనాధ్, ఎడవల్లి నాగరాజు, పాల్గొన్నారు

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో ఉద్యమకారునికి ఘన సన్మానం



పాలేరు జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి :గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసిన కోనాయిగూడెం సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, తెలంగాణ ఉద్యమకారులు కాసాని నాగేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు ఎంపీటీసీ రేవూరి వాసవి, ఉప సర్పంచ్ వడ్లమూడి నరసయ్య, వార్డు సభ్యులు జంగం లక్ష్మీనారాయణ, గూడెల్లి రంగయ్య, కుమ్మరి నాగమణి, కార్యదర్శి వీరబాబు , గ్రామ దీపిక కొమ్మినేని పుష్పావతి , అంగన్వాడీ టీచర్ నాగమణి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయ్య కు రాష్ట్ర ఉత్తమ సేవ మెడల్స్ అందజేసిన ఖమ్మం సి పి విష్ణు వారియర్..



పాలేరు జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ 8వ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల సందర్భంగా ఖమ్మం పోలీస్ కమీషనర్ శ్రీ విష్ణు యస్ వారియర్. ఐపిఎస్ గారి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ సేవా పతకం అందుకున్నా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గంగుల వెంకటయ్య, 1990 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా చేరి నక్సలైట్ ప్రభావిత ప్రాంతాలు అయిన కరకగూడెం. గుండాల. వెంకటాపురం. గార్ల బయ్యారం పోలీస్ స్టేషన్లు ఉత్తమ ప్రతిభ కనబరిచి అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవ పథకంలో వెంకటయ్య ఎంపికయ్యారు.

## చిట్యాల గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 02 జూన్ ప్రజా పాలన : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని పరిగి శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ నిఖిలతో కలిసి గురువారం పరిగి మండలం చిట్యాల గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిగి శాసన సభ్యులు మహేష్ రెడ్డి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి గ్రామాలను పట్టణాలుగా తీర్చి దిద్దడం జరిగిందన్నారు. ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ట్రాక్టర్లు, వైకుంఠ ధామాలు, పల్లెప్రకృతి వనాలతో పాటు క్రీడా ప్రాంగణాలను కూడా ఏర్పాటు చేసి యువతకు చదువుతో పాటు క్రీడలు, మంచి ఆరోగ్యం ఎంతో అవసరమని ఈరోజు క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసుకొని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఒక ఎకర స్థలంలో రూ. 4 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో గుట్టను త్రవ్వి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటి ఫెన్సింగ్ చేయాలని, అలాగే గేటు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ నిఖిల మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి మండలానికి రెండు క్రీడా ప్రాంగణాలను తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పూర్తి చేసి ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. క్రీడా ప్రాంగణానికి అవసరమైన సీసీ రోడ్డు నిర్మాణమునకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. శుక్రవారం 3 వ తేదీ నుండి జిల్లాలో 5 వ విడత పల్లెప్రగతి కార్యక్రమం 15 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పల్లె ప్రగతిలో పని చేసి గ్రామాలను అందంగా తీర్చి దిద్దాలన్నారు. గ్రామంలో ఇప్పటి వరకు చేపట్టిన అన్ని పనులకు సంబంధించిన డబ్బులు ఇప్పటికే చెల్లించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారణం అరవింద్ రావు, సర్పంచ్ రంజిత్ రాజ పుల్లారెడ్డి, ఎంపీటీసీ వెంకటేష్, ఏఎంసి చైర్మన్ సురేందర్, పిఏసిఎస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, డిఆర్డిఒ కృష్ణన్, ఎంపీడీఓ శేషగిరి శర్మ, తహసీల్దార్ రాంబాబు, ఎంపీవో దయానంద్ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వేడిపల్లి, జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు డివిజన్లోని బుద్ధ నగర్లో కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి టీఆర్ఎస్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం తెరాస పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, కార్యదర్శులు మరియు పార్టీ అనుబంధాల కమిటీ సభ్యులు , మహిళా కమిటీ మెంబర్లు ,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### మాతో పాటు చదివిన విద్యార్థికి 63000 ఆర్థిక సహాయం



ఇబ్రహీంపట్నం జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి: గురువారం రోజు మేడిపల్లి నక్కెర్త 2003 2004 టెన్త్ క్లాస్ విద్యార్థులు తోటి విద్యార్థి తాడివర్తి మండలి విజయ లక్ష్మి భర్త శ్రీశైలం వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తలకు గాయం అయింది సాగర్ కాంప్లెక్స్ లో బృంగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు తోటి విద్యార్థి కి హాస్పిటల్ ఖర్చు విజయలక్ష్మికి మేమున్నామంటూ 63000 మేడిపల్లి నక్కెర్త కొత్తపల్లి తక్కలపెల్లి నానక్ నగర మల్కిష్ గూడెం వివిధ గ్రామాల నుంచి విద్యార్థులు పరామర్శించి మనో ధైర్యం ఇచ్చారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9848236015 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నారు: ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్



ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లావూడ్యా రాములునాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు ఏసీపీ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమాల ఫలితంగా వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని రైతులకు రైతుబంధు బీమా పథకం దళిత బందు చేతి వృత్తుల వారికి సంక్షేమ పథకాలు పేదలకు కల్యాణలక్ష్మి షాదీముబారక్ వృద్ధులకు పెన్షన్లు రైతుల సంక్షేమం కోసం లక్షల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు నిర్మించి రైతులు సాగు చేస్తున్న భూములను సస్యశ్యామలం చేశారని అన్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైరా మున్సిపాలిటీలోని మూడో వార్డులో క్రీడా ప్రాంగణాన్ని మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్మూలనకు స్వచ్ఛభారత్ ట్రాక్టర్లు మినీ వ్యాన్లను ప్రారంభించారు సంక్షేమ పథకాల వల్ల రాబోయే ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రి కెసిఆర్ను నిలబెట్టేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్చైర్మన్ బొర్రా రాజశేఖర్ మున్సిపల్ చైర్మన్ జైపాల్ స్థానిక ప్రజాప్రతినిధులు కమీషనర్ వెంకటపతి రాజు సిఐ సురేష్ స్థానిక ప్రజాప్రతినిధులు టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## జిల్లా లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మంచిర్యాల టౌన్, జూన్ 02, ప్రజాపాలన : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు నివాస ప్రాంగణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాల ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు . కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ జాతీయ జెండాను ఎగుర వేశారు అనంతరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ ,మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి చిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ సోనియాగాంధీ వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పురుడుపోసుకుంది, తెలంగాణ ఉద్యమంలో అనేకమంది ఆత్మబలిదానాలు చేసుకోవడం సోనియా గాంధీని కలిచి వేసిందని ఆంధ్ర పాలకులు వ్యతిరేకించినప్పటికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చని ప్రశంసించారు . నీళ్లు నియామకాలు నిధులు పేరుతో సాగిన ఉద్యమం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో వాటి ఊసేత్తడం లేదని వారు విమర్శించారు. కెసిఆర్ పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని గుర్తు చేశారు . రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితమై కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలోకి రావడం తథ్యమని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర సాధన జరిగింది, అన్ని వర్గాల ప్రజల పోరాటం వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టిన ఆ బిల్లుకు బి జె పి తరపున పార్లమెంట్ లో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ సుష్మ స్వరాజ్ మద్దతు తెలిపి తెలంగాణ రాష్ట్ర సాధన లో ముఖ్య భూమిక ను భారతీయ జనతా పార్టీ పోషించింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన నిధులు, నియామకాలు, నీళ్ళు మనకు దక్కుతాయని పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో టిఆర్ఎస్ కుటుంబ పాలన లో ఏ ఒక్క ఆశయం కూడా నెరవేరలేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పెద్దపెల్లి పురుషోత్తం, రజినిష్ జైన్,తోట సతీష్, గుర్రాల లావణ్య, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు బీజేపీ నాయకుల ఘన నివాళి



బోనకల్, జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు.ముందుగా స్థానిక ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల స్తూపానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు మాట్లాడుతూ అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అమరవీరుల కుటుంబ సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం భాద్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్దించడం అమరవీరుల త్యాగ ఫలమని భవిష్యత్తులో వారి స్ఫూర్తిని కొనసాగిస్తు ఐక్యంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం యువనేత బీపీ నాయక్ మాట్లాడుతూ అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి తెరాస ప్రభుత్వం గాలికి వదిలేసిందని, అమరవీరుల కుటుంబ సభ్యులు, ఉద్యమకారులు యాచకులుగా, వీధి వ్యాపారస్తులుగా జీవించడం చాలా దురదృష్టకరమన్నారు.అలాగే ప్రొఫెసర్ జయశంకర్ సారును తెలంగాణ జాతిపితగా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషించిందని దివంగత నేత శ్రీమతి సుష్మాస్వరాజ్ కృషి మరువలేనిదని ఆమె పేరును తెలంగాణ ఆడబిడ్డగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంగుల నాగేశ్వరరావు, జిల్లా ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసానీ పరశురాం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరీదు పరశురాముడు, సేవాలాల్ మహారాజ్ సమితి సభ్యులు భూక్యా బాలకృష్ణ, గుగులోత్ కిషోర్, భూక్య సైదులు, బాదావత్ సూర్య, భానోత్ గోపి తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



ఇబ్రహీంపట్నం జూన్ తేది 2 ప్రజాపాలన ప్రతినిధి. :తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని మునగనూరు గ్రామం వార్డ్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన 15వ వార్డ్ వార్డ్ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి , ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు వార్డ్ కౌన్సిలర్ తల్లపల్లి సంగీత మోహన్ గుప్తా ఎన్.రమేష్ గౌడ్,డి.శివ కుమార్ కావేరి శ్రీనివాస్ ఎమ్.శశికాంత్ రెడ్డి డి. శ్యామ్ యాదగిరి గౌడ్ యన్.వినోద్ గౌడ్ భీమ్ రెడ్డి, డి.ప్రశాంత్ డి. ప్రవీణ్ ,బాబు, శేఖర్ మరియు మున్సిపల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మంచిర్యాల టౌన్, జూన్ 02, ప్రజాపాలన : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు నివాస ప్రాంగణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాల ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు . కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ జాతీయ జెండాను ఎగుర వేశారు అనంతరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ ,మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి చిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ సోనియాగాంధీ వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పురుడుపోసుకుంది, తెలంగాణ ఉద్యమంలో అనేకమంది ఆత్మబలిదానాలు చేసుకోవడం సోనియా గాంధీని కలిచి వేసిందని ఆంధ్ర పాలకులు వ్యతిరేకించినప్పటికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చని ప్రశంసించారు . నీళ్లు నియామకాలు నిధులు పేరుతో సాగిన ఉద్యమం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో వాటి ఊసేత్తడం లేదని వారు విమర్శించారు. కెసిఆర్ పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని గుర్తు చేశారు . రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితమై కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలోకి రావడం తథ్యమని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



ఇబ్రహీంపట్నం జూన్ తేది 2 ప్రజాపాలన ప్రతినిధి : మంచల్ మండ పరిధిలో ఆరుట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ఆరుట్ల గ్రామం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మరియు ఆరుట్ల గ్రామం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గౌడ్ ఎంపీటీసీలు చీరాల రమేష్ కావలి శ్రీనివాస్ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ మరియు వార్డు సభ్యులు వెంకటేష్ కోఆప్షన్ సభ్యులు యాదయ్య సార్ మాజీ కో ఆప్షన్ సభ్యులు సలాం చంద్రయ్య ప్రవీణ్ కుమార్ జానీ పాషా లక్ష్మణ్ నాయక్ పున్నం రాములు ఎండి ఆశ్రఫ్, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దండుమైలారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



ఇబ్రహీంపట్నం జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం లో తెలంగాణ తల్లి విగ్రహాన్నికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కంచర్ల చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో భాగంగా పొన్నాల జగదీశ్, సర్పంచ్ రావనమోని మల్లీశ్వరి జంగయ్య, ఉప సర్పంచ్ హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ లింగం,గ్రామ అధ్యక్షుడు ఐలయ్య, రణధీర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, విక్రమ్,దేరంగుల సత్యనారాయణ, ముది గొండ అజయ్, కట్ట గణేష్, సల్మాన్, ఖలేదు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనేకమంది అమరవీరుల త్యాగఫలం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న మని,దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ లక్ష్యం గా పనిచేస్తున్నారని అన్నారు, నిరుద్యోగులకు లక్ష ఉద్యోగుల కోసం నోటిఫికేషన్ విడుదల చేశారని, ప్రతి ఇంటికి తాగునీరు కోసంమిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టులు మిషన్ కాకతీయ లక్ష్యం పనిచేస్తూ, లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తుమని,తెలంగాణ లో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు, విద్యా, వైద్య రంగాలలో దేశంలోనే తలమానికంగా ఉన్నది, ఈ రోజున మరోసారి అమరవీరుల త్యాగలను, తలుచుకుంటూ, వారి ఆశలకోసం పని చేస్తున్నామని తెలిపారు.

## మంచాల మండలం తహసీల్దార్ కర్ర అనితను కలిసిన వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు



ఇబ్రహీంపట్నం జూన్ తేది 2 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం.వైయస్సార్ తెలంగాణ పార్టీ మండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా విదులో చేరిన. కే.అనిత తహసీల్దార్ అధికారిని మర్యాద పూర్వకంగా కలసి మిఠాయిలు ఇచ్చి ఘనంగా సన్మానించిన వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మండలం బిసి సెల్ మండలం అధ్యక్షుడు బూర జంగయ్య గౌడ్ ఈ సందర్భంగా మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ మంచాల మండలంలో వివిధ గ్రామాల్లో రైతుల భూ రికార్డ్ సమస్యలు చాలా ఉన్నాయి మీరు మంచి మనసుతో దృష్టి సారించి రైతుల భూ రికార్డ్ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించి మంచాల మండలం ఉత్తమ తహసీల్దార్ అధికారిగా మంచి పేరు తెచ్చు కోవాలి మేడమ్ అని తహసీల్దార్ అనిత తో చర్చించటం జరిగింది.

## నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

# ధర్మపురి పయనం

వీటన్నిటినీ ఒక ఉద్యమంగా అక్కున చేర్చుకుని అందరికి అందుబాటులో తేవాలని చేసిన ఉత్సాహం... అవి డీఓఎల్, బీఓఎల్ పాఠాలకు ఎంతగానో ఉపయోగపడిన తీరు, కాచిగూడ ఆర్య సమాజ్ మందిర్ ఎదురు సందులో డీఓఎల్, బీఓఎల్ పుస్తకాలకు నిలయమైన మాధవి బుక్ సెంటర్... ఎమెస్కో ప్రతి నెలా నాలుగు నవలల చొప్పున రెండు రూపాయలకు ఒకటి ప్రచురించిన నవలలను విస్తృతంగా తెప్పించి అమ్మి, సాహిత్య అభిరుచి పెంచడం, ఆరుద్రగారి సమగ్ర గ్రంథ సాహిత్యం క్లాత్ బైండింగ్‌తో ఐదు రూపాయలకే ఒక సంపుటి చొప్పున అందిస్తే, తెప్పించి అమ్మి ఒక కాపీ గ్రంథాలయంగా జమ చేసుకోవడం. డిటెక్టివ్ నవలలు కూడా తెప్పించి అమ్మడం, కిరాయికి ఇవ్వడం... విశ్వనాథ సత్యనారాయణ, శ్రీశ్రీల గురించి వాదోపవాదాలు చేసుకోవడం, 1974లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలకు పోవాలి, పోకూడదు అని తీవ్రంగా చర్చలు చేసుకోవడం వంటి ఎన్నో జ్ఞాపకాలు కదలాడుతున్నాయి.

**సాహిత్యప్రచురణలు:**

ఎమెస్కోవారు ఆరుద్ర రాసిన ఆంధ్రుల సాహిత్య చరిత్ర సిరీస్‌ను వెలువరించారు. చక్కని క్లాత్ బైండింగ్‌తో ఐదు రూపాయలకే ఇచ్చేవారు. అవికూడా నాలుగు కాపీలు చొప్పున తెప్పించేవాడిని. సంగనభట్ల నరసయ్య, జయధీర్ తిరుమలరావు తదితరులు తీసుకుంటుండేవారు. ఆనాడు ఐదు రూపాయలున్న సంపుటి ఇప్పుడు వంద రెట్లు ధర పెరిగిందనుకుంటాను.

యువభారతి సంస్థవాళ్లు ప్రాచీన సాహిత్యంమీద నెలనెలా ప్రసంగాలు పెట్టించేవారు. వాటిని పుస్తకాలుగా అచ్చువేసేవారు. ప్రచురణ పూర్వ విరాళం పేరుతో వాటిని చాలా తక్కువ ధరకు అందించేవారు. డీఓఎల్, బీఓఎల్ చదివేవారికి అవి ఎంతో ఉపయోగకరంగా ఉండేవి.

ఇప్పుడు కాచిగూడ చౌరస్తా ఆర్యసమాజ్ మందిర్ ఎదురు సందిలో నవోదయ బుక్‌షాపు ఉన్నచోట మాధవి బుక్ సెంటర్ అనే షాపు ఉండేది. డీఓఎల్, బీఓఎల్ విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రాచీన సాహిత్యాన్ని, ఆధునిక సాహిత్యాన్ని చదివేవారికి మాధవి బుక్ సెంటర్ ఒక కేంద్రం.

డీఓఎల్‌లో భాగంగా డీఓఎల్ పాఠ్య పుస్తకాల్లో అలంకార శాస్త్రాలు పరిచయమయ్యాయి. సూర్యనారాయణ శాస్త్రిగారి 'కావ్యాలంకార సంగ్రహం', చలమచర్ల రంగాచార్యులగారి 'ప్రతాపరుద్ర యశోభూషణం' అనే అలంకార శాస్త్రాలు బాగా ప్రభావితం వేశాయి. తరువాత కాలంలో సోవియట్ యూనియన్, యూరప్, గ్రీకు, అమెరికా దేశాలకు చెందిన ఈస్తటిక్స్ అలంకార శాస్త్రాలను చదవడానికి ఇవి ఎంతో ఉపయోగపడ్డాయి. వాటికి వీటికి మధ్యన తులనాత్మక అధ్యయనం చేస్తూ, 'కథలబడి', 'కథాసాహిత్యాల అలంకార శాస్త్రం', 'కథా రచనకు కథకుడి పాఠాలు' వంటి పుస్తకాలు వందలాది వ్యాసాలు రాయడానికి ఎంతో ఉపయోగపడ్డాయి.

డీఓఎల్‌లో 'కుమారసభవం', పాండురంగ మహత్యంలోని నిగమశర్మ అతని అక్క వంటి పాఠాలు ఉండేవి.

డీఓఎల్ పాసైతే ఉద్యోగం గ్యారంటీ కానీ, మేం పాసయ్యేసరికి డీఓఎల్‌తో కాకుండా, బీఓఎల్ చదివినవారికి ప్రాధాన్యత పెరిగింది. మేం బీఓఎల్‌కు వచ్చేసరికి పండిట్ ట్రైనింగ్ చేసినవారికే ఉద్యోగం అనే ప్రాధాన్యత పెరిగింది.

డీఓఎల్ పాసయ్యాక ఉద్యోగాల వేటలో పడ్డాము. పంచాయితీ సమితి అని పూర్వం ఉండేవి. బ్లాక్ డెవలప్‌మెంట్ అని పిలిచేవాళ్ళు. తర్వాత వాటిని మండలాభివృద్ధి కేంద్రం అని మార్చారు. ఈ పంచాయితీ సమితులల్లో కొన్ని తెలుగు పండిట్ పోస్టులు ఉంటే ఇంటర్వ్యూకు వెళ్లడం, రావడం జరుగుతూ వచ్చింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# జిల్లా అభివృద్ధికి పునరంకితం కావాలి

### ప్రభుత్వ విప్,చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్



మంచిర్యాల బ్యూరో, జూన్02, ప్రజాపాలన: అభివృద్ధిలో భాగమైన ప్రతి ఒకరు బంగారు తెలంగాణ సాధనకు, జిల్లా అభివృద్ధికి పునరంకితః కావాలని ప్రభుత్వ విప్ ,చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ,జిల్లా కలెక్టర్ భారతీ హొలికేరి,ఇంచార్జి డిసిపి అకిల్ మహాజన్ లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా జిల్లా కేంద్రంలో ని తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద పుష్పగుచం ఉంచి , రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి , జాతీయ పథకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మార్చాలన్న దృఢసంకల్పంతో పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా జిల్లా లో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రగతిని తన సుదీర్ఘ ప్రసంగం ద్వారా వివరించాడు. తెలంగాణ ఉజ్వల భవిష్యత్తు ఉండేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రణాళికలు, పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు వివిధ రంగాలలో రాష్ట్రం సాధించిన ప్రగతి అమలు చేస్తున్న పథకాలకు దేశ విదేశాల నుండి ప్రశంసలు అందుతున్నాయని అన్నారు. దళిత బంధు పథకం ద్వారా అర్హత గల ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు కేటాయిస్తూ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వైద్యుల, సిబ్బంది సంఖ్యను పెంచే విధంగా ఈ విద్యా సంవత్సరం నుండి వైద్య కళాశాల తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యాసంగి 2021 సంవత్సరం లో మే 10వ తేదీ వరకు లక్ష 39 వేల 195 మంది రైతులకు రైతుబంధు పథకం లో, నూట అరవై నాలుగు కోట్ల 59 లక్షలు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 82,666 మంది రైతులను రైతు బీమా పథకం కింద చేర్చడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఐదు వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా కనీస మద్దతు ధరలు కల్పించడం జరిగిందని,నాబార్డ్ వారి ఆర్థిక సాయంతో 37 కోట్ల 50 లక్షల రూపాయలతో 67 వేల ఐదు వందలు మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 10 గోదాములు వివిధ మండలాల్లో నిర్మించడం జరిగిందని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ తోటలు పెంచుటకు 3,412 ఎకరాలు డ్రిప్ లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని, సమగ్ర ఉద్యానవన అభివృద్ధి పథకం ద్వారా పండ్ల తోటల విస్తీర్ణం పెంచుటకు. రైతులను ప్రోత్సాహించినట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా డంపింగ్ యార్డ్, వైకుంఠ గ్రామాలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలను పూర్తిచేసి వినియోగం లోకి తీసుకురావడం జరిగిందన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులతో పాటు వివిధ శాఖలకు సంబంధించిన జిల్లాస్థాయి అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



మధిర జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్‌లి జాతీయ జెండా ఎగురవేశారు. అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.తెలంగాణ ఏర్పాటుకు సోనియా గాంధీ అందించిన కృషిని మనం గుర్తుచేసుకోవాలి అన్ని అసమానతలకు వ్యతిరేకంగా ఆమె మాటను నిలబెట్టుకున్నారు ప్రజల పోరాటం గెలవడానికి సహాయం చేశారు. అలాగే.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున చరిత్రను మరచిపోవద్దని అన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ పూర్తయినట్లు ప్రకటించింది బిఅఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుబి లిసోనియాగాంధీలి అని గుర్తు చేశారు.. సోనియాగాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగం వల్లే ఈ రోజు మనం సంబరాలు చేసుకుంటున్న మన్నారు ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వకపోతే ఈరోజు తెలంగాణ పేరు చెప్పి గద్దెనెక్కిన నాయకులు ఎక్కడ ఉండేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మున్సిపాలిటీ కౌన్సిలర్ లు లికోన ధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావులి మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి సర్పంచ్ లిమదార్ సాహెబ్‌లి మాజీ సర్పంచులు లికర్నాటి రామారావు బొమ్మకంటి హరిబాబు మువ్వా వెంకయ్య బాబులి మండల %ర% సెల్ నాయకులు లిబాలు నాయక్‌లి మధిర పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిజహంగీర్‌లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్ర ఉద్దండయ్యాలి ఎస్సీ అధ్యక్షుడు లిగద్దల లాలయ్యాలి డివిజన్ కమిటీ అధ్యక్షులు లిమాగం ప్రసాద్, బండారి నరసింహారావు, కోట డేవిడ్, ఆదిమూలం శ్రీనివాసరావు తలుపుల వెంకటేశ్వర్లు, మైలవరపు చక్రి, జమిల్ పాషా, సయ్యద్ అలీ, సంపశాల రామకృష్ణలి లిఅల్లాడి గోపాల్ రావు. పోచంపల్లి శంకర్రావు జనార్దన్ రావు సామినేని కోటేశ్వరరావులి తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మధిర రూరల్ జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ కార్యాలయంలో జెండా పండుగ టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకుల మధ్య ఘనంగా జెండాఅవిష్కరించిన మండల, పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు కనుమూరి వెంకటేశ్వరరావు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు అమరవీరులకు నివాళులు అర్పించిన టిఆర్ఎస్ నాయకులు. టిఆర్ఎస్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పట్టణ అధ్యక్షులు రావూరుశ్రీనివాసరావుకనుమూరువెంకటేశ్వరరావు జాతీయ జెండా టిఆర్ఎస్ జండాలను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ తల్లి కి మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్, టిఆర్ఎస్ నాయకులు వార్డ్ కౌన్సిలర్ లు పూలమాలవేసి నివాళులర్పించారు. అమర వీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తా రు నాగేశ్వరరావు ఆత్మ కమిటీ చైర్మన్ రంగి శెట్టి కోటేశ్వరరావు టిఆర్ఎస్ మండల పట్టణ కార్యదర్శులు బొగ్గుల భాస్కర్ రెడ్డి అరిగే శ్రీనివాస రావు, ఎంపీపీ మొండెం లలిత వెంకయ్య, టిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై వి అప్పారావు, రైతుబంధు మండల కన్వీనర్ చావా వేణు బాబు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెలగపూడి శివరాం ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రాల పెద్ద సైదిరెడ్డి, టిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ కోన నరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యా లత వెంకట్రెడ్డి వార్డు కౌన్సిలర్ లు గద్దల మాధురి ధీరావత్ మాధవి, %ఎఝుఝుఠుజూబ% రాణి ప్యారి, ఎర్రగుంట లక్ష్మి రమేష్,మేడికొండ కళ్యాణి కిరణ్,తోగరు వరలక్ష్మి ఓంకార్, టిఆర్ఎస్ నాయకులు కొటారి రాఘవరావు జేవీ రెడ్డి గద్దల నాని గద్దల రాజా దుర్గాప్రసాద్ నంబూరు శ్రీనివాసరావు సర్పంచ్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ డివిజన్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మధిర జూన్ 2 రూరల్ ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడుతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మదిర విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదిర సబ్ డివిజన్ కార్యాలయం, ఈ ఆర్ వో, సబ్ డివిజన్ పరిధిలోని పరిధిలోని అన్ని సెక్షన్ ఆఫీసులో జాతీయ జెండా ఎగురవేసి, తెలంగాణ కోసం ఆత్మార్పణ చేసుకున్న అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. మధిర సబ్ డివిజన్ ఆఫీస్ నందు %జుఎ%. సి. హెచ్. సుధాకర్ రావు ఈ ఆర్ ఓ కార్యాలయం లో సి. హెచ్. ప్రభాకర్ రావు , మధిర టౌన్ ,రూరల్ సెక్షన్ ఆఫీస్ లో %ూజు ఖ% నాగేశ్వరావు , ఎర్రుపాలెం సెక్షన్ కార్యాలయంలో వేణు గోపాల్ జాతీయ జెండా ఎగరవేసిన వేసినారు. ఈ కార్యక్రమాలలో అన్ని స్థాయిలలోని విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు




మధిర 2 జూన్ ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని గురువారం నాడు సిపిఐ మధిర మండల కమిటీ ఆధ్వర్యంలో మడుపల్లి లో పార్టీ ఆఫీస్ దగ్గర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ముందుగా జాతీయ పతాకాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవి ఆవిష్కరించారు. ఈసందర్భంగా బెజవాడ రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషించిందని ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణా నినాదాన్ని వినిపించిన ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారుఎందరో అమరవీరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణా లో ఉద్యమ ఆకాంక్షలు పూర్తిగా నెరవేరలేదని అన్నారు. నాటి నిర్బంధాలకు వెరవకుండా పోరాడి తెలంగాణా సాధన లో పాల్గొన్నవారికి ఉద్యమ అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు ప్రకాశరావు, సిపిఐ మండలకమిటి సభ్యులు రామానుజం, చెరుకూరి, కామేశ్వరరావు, హనుమంతరావు, కొండా, మడుపల్లి సహాయ కార్యదర్శి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మధిర జూన్ 2 రూరల్ ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు లిడాక్టర్ వాసిరెడ్డి రామనాథం అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలులి వేసి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి జండా వందనం గావించారు డాక్టర్ లిబాబాసాహెబ్ అంబేద్కర్‌లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, రాష్ట్ర కార్యదర్శి మేడేపల్లి రాణి. కౌన్సిలర్ వంకాయలపాటి వెంకటనాగేశ్వరావు. సీనియర్ నాయకులు రావి కోటేశ్వరరావు ,పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షుడు వంగాల రామకోటి, నాయకురాలు మన్నెపల్లి రత్నకుమారి, మేడ వెంకటేశ్వర్లు,వట్టికొండ నాగేశ్వరావు, నాగులవంచ శ్రీనివాసరావు, వట్టికొండ రామోహనరావు ,బోనాలు ప్రసాద్. చట్టు వెంకటేశ్వరరావు, రాయప్ప, పాల్గొన్నారు.

## జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు



మధిర జూన్ 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు జేఏసీ ఆధ్వర్యంలోతెలంగాణ ఉద్యమకారుల జేఏసీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపాన్ని ఘనంగా అలంకరించి, తెలంగాణ తల్లి సమక్షంలో జాతీయ జెండా ఎగుర వేసినారు. అస్తిత్వం కోసం, నీళ్ల కోసం, నిధుల కోసం , నియామకాల కోసం రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా ఆత్మబలిదానాలు చేసుకున్న అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ నాయకులు చెరుపల్లి శ్రీధర్ మందడపు రామారావు ,గడ్డం భద్రయ్య, బెజవాడ రవిబాబు, పెరుమాళ్ళ పల్లి విజయరాజు మేడికొండ కిరణ్ , రామిశెట్టి నాగేశ్వరరావు, మునుగోటి కొండ, కాళేశ్వర రావు తదితర ఉద్యమకారులు అందరూ పాల్గొన్నారు.

## ఆసక్తికరంగా 'నగాదారిలో' ప్రోమో..!




రానా దగ్గుబాటి – సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం "విరాట పర్వం". 'నీది నాది ఒకటే కథ' ఫేమ్ వేణు ఊడుగుల దర్శకత్వం వహించిన ఈ సినిమా రిలీజ్ కు రెడీ అయింది. జూన్ 17న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ ముమ్మరం చేశారు. ఇప్పటికే విడుదలైన 'విరాటపర్వం' ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని కలిగించింది. టీజర్ – 'కోలు కోలు' సాంగ్ – వాయిస్ ఆఫ్ రవన్న గ్లిమ్స్ మరియు సోల్ ఆఫ్ వెన్నెలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ క్రమంలో 'నగాదారిలో' అనే మరో పాటని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా మేకర్స్ సాంగ్ ప్రోమోని వదిలారు. "నిప్పు ఉంది నీరు ఉంది.. నగా దారిలో చివరకు నెగ్గేదేది తగ్గేదేది నగా దారిలో.." అంటూ సాగిన ఈ గీతం ఆకట్టుకుంటోంది. అడవిలో రానా – సాయి పల్లవిల ప్రయాణాన్ని ఈ పాటలో చూపించారు. సురేష్ బొబ్బిలి స్వరాలు సమకూర్చిన ఈ గీతాన్ని వరంగల్ కు చెందిన జానపద గాయని వరం పాడారు. దేవెర నరేందర్ మరియు భరద్వాజ్ సాహిత్యం అందించారు. గురువారం ఉదయం 'నగాదారిలో' పూర్తి పాటను విడుదల చేయనున్నారు. 1990లలో జరిగిన యదార్థ సంఘటనల ప్రేరణతో నక్సలిజం బ్యాక్ డ్రాప్ లో "విరాటపర్వం" చిత్రాన్ని రూపొందించారు. కామ్రేడ్ రవన్న అలియాస్ డాక్టర్ రవిశంకర్ పాత్రలో రానా.. అతని రచనలకు ప్రేమించే యువతి వెన్నెల పాత్రలో సాయి పల్లవి కనిపించనున్నారు. ప్రియమణి – నందితా దాస్ – నవీన్ చంద్ర – జరీనా వహాబ్ – ఈశ్వరీ రావు – సాయి చంద్ బెనర్జీ – నాగినీడు – రాహుల్ రామకృష్ణ – దేవి ప్రసాద్ – ఆనంద్ రవి – ఆనంద్ చక్రపాణి తదితరులు ఈ సినిమాలో ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. దగ్గుబాటి సురేష్ బాబు సమర్పణలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. డానీ సాంచెజ్ లోపెజ్ – దివాకర్ మణి సినిమాటోగ్రఫీ అందించగా.. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వర్క్ చేశారు. శ్రీ నాగేంద్ర ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరించారు.

## ఆహా వీడియో లో బాలయ్య ఎపిసోడ్ కి టైమ్ ఫిక్స్!




నందమూరి బాలకృష్ణ వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల తెలుగు ఇండియన్ ఐడల్ కార్యక్రమం లోని సెమీ ఫైనల్స్ కి నందమూరి బాలకృష్ణ స్పెషల్ గెస్ట్ గా వచ్చి అలరించిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమం స్ట్రీమింగ్ కి రెడీ అవుతుంది. ఈ అన్ స్టాపబుల్ వీడియో ను జూన్ 10, రాత్రి 9 గంటలకు ప్రసారం చేయనున్నట్లు తాజాగా ఆహా వీడియో వెల్లడించడం జరిగింది. నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఈ చిత్రం తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వం లో మాస్ ఎంటర్ టైనర్ కి సిద్ధం అవుతున్నారు. ఇదిలా ఉండగా ఆహా వీడియో లోని కార్యక్రమాలతో బాలయ్య ప్రేక్షకులను అలరిస్తున్నారు.

## ఫస్ట్ టైమ్ సెంటిమెంట్ మరచిన మహేష్



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ఇటీవల సర్కారు వారి పాట సినిమాతో మొత్తానికి బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించే విధంగా కలెక్షన్స్ అయితే అందుకున్నాడు కానీ పూర్తిస్థాయిలో మాత్రం ఆ సినిమా అభిమానులను సంతృప్తి పరచలేక పోయింది. ఇక తదుపరి సినిమా మాత్రం ఎలాగైనా ఆడియన్స్ కు పూర్తి స్థాయిలో ఆకట్టుకోవాలనే చూస్తున్నాడు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తో మూడవసారి చేస్తున్న ప్రాజెక్టుపై అయితే మహేష్ చాలా కాన్ఫిడెంట్గా ఉన్నట్లుగా తెలుస్తోంది. అతడు ఖలేజ సినిమాల అనంతరం వీరి కలయికలో రాబోతున్న సినిమా కాబట్టి తప్పకుండా అంచనాలకు తగ్గట్టుగానే ఉంటుంది అని అభిమానుల్లో కూడా ఒక నమ్మకం అయితే ఉంది. అయితే మహేష్ బాబు ఎలాంటి సినిమా చేసినా కూడా ప్రతి ఏడాది ఎప్పుడు అప్డేట్ ఇచ్చినా ఇవ్వకపోయినా కూడా ఒకరోజు మాత్రం తప్పకుండా ఆడియన్స్ కు మిస్సవ్వకుండా ఏదో ఒక మంచి సర్ ప్రైజ్ అయితే ఇస్తూ ఉంటాడు. ఆ స్పెషల్ డే ఏమిటో అందరికీ తెలిసే ఉంటుంది. తన తండ్రి సూపర్ స్టార్ కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా మే 31వ తేదీన మహేష్ తప్పకుండా ఏదో ఒక సినిమా అప్డేట్ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఈసారి మాత్రం మహేష్ బాబు ఆ డేట్ ను అలా కాళీగా వదిలేశాడు. ఈ ఏడాది తండ్రి పుట్టిన రోజు సందర్భంగా ఫ్యాన్స్ కు ఏదైనా అప్డేట్ ఇస్తాడేమో అనుకుంటే అసలు చిన్న అనౌన్స్ మెంట్ కూడా ఇవ్వక పోవడం విశేషం. అయితే ఒక విధంగా చెప్పాలి అంటే మహేష్ బాబుకు అప్డేట్ ఇవ్వడానికి చాన్స్ కూడా లేదు.


ఎందుకంటే త్రివిక్రమ్ సినిమాకు సంబంధించి ప్రాజెక్టు ఓకే చేయడం తప్పితే మరో అడుగు ముందుకు వేయలేదు. అలాగే రాజమౌళి సినిమా కూడా మొదలు కావడానికి ఇంకా చాలా సమయం ఉంది కాబట్టి రెండు ప్రాజెక్టుల విషయంలో మహేష్ బాబు ఎలాంటి అప్డేట్ ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. మరి రాబోయే రోజుల్లో మహేష్ అభిమానులను ఎలా హ్యాపీ చేస్తాడో చూడాలి.

## ఈగ పోలికలతో హాలీవుడ్ సీరీస్

దర్శకధీరుడు రాజమౌళి సృష్టించిన అద్భుత ప్రయోగం ఈగ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంది ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు 2011లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డ్సు క్రియేట్ చేసింది అయితే ఆ సినిమా పోలికలతో ఒక హాలీవుడ్ లో వెబ్ సీరీస్ రాబోతు ఉండడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నెట్ ఫిక్స్ లో విడుదల కాబోయే ఆ ప్రాజెక్ట్ కు సంబంధించిన ట్రైలర్ కూడా ఇటీవలే విడుదల చేయగా నెటిజన్స్ ఈగ సినిమా పోలికలు కరెక్ట్ గా కనిపిస్తున్నాయని చెప్పారు. మ్యాన్ %ఎం% బీ సిరీస్ రాజమౌళి యొక్క ఈగ నుండి ఎక్కువగా ప్రేరణ పొందిందనిది అని ట్రైలర్ స్పష్టంగా సూచిస్తుంది. మిస్టర్ బీన్ ఫేమ్ రోవాన్ అట్కిన్సన్ నెట్ఫిక్స్ సిరీస్లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఇక ఈగ సినిమాలో రివెంజ్ తీర్చుకొనేందుకు విలన్ ని విరోధిపై ఎలా దాడి చేస్తుందో అదే తరహాలో మ్యాన్ వర్సెస్ బీలో తేనెటీగ కథనాయకుడిని ముప్పుతిప్పలు పెడుతోంది. కాకపోతే ఇది కామెడీ యాంగిల్ లో మరొక కోణంలో హైలెట్ చేసినట్లు అనిపిస్తున్నా కూడా దాదాపు అదే తరహా కంటెంట్ తో డిజైన్ చేసినట్లు చెబుతున్నారు. విజువల్స్ లో ఒక ఇంట్లో తేనెటీగ ముప్పుతిప్పలు పెట్టి నిప్పు అంటుకునేలా చేయడం అలాగే బ్లాస్ట్ జరగడం ఇతరులపై దాడి చేయించడం ఫైనల్ గా యాక్సిడెంట్ కూడా తేనెటీగ ద్వారా జరగడం ఇలా ట్రైలర్ హైలెట్ అంశాలు అన్ని కూడా ఈగ సినిమాలో ఉన్నవే కాబట్టి ఈ సినిమా దాదాపు రీమేక్ లాగే ఉందని ఓ వర్గం నెటిజన్లు సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. ఇక ఫైనల్ గా ఈ సీరీస్ నెట్ ఫ్లిక్స్ లో జూన్ 24 నుంచి సందడి చేయనుంది. ఇప్పటికే హాలీవుడ్ లో ఈ ప్రాజెక్ట్ పై పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ అయ్యాయి. కానీ ఇండియన్ ఫ్యాన్స్ మాత్రం ఈగ సినిమా ఇంగ్లీష్ లో తేనెటీగ వెబ్ సీరీస్ గా రానుంది అని అంటున్నారు. మరి పూర్తి కథ ఎలా ఉంటుందో చూడాలి.



## బాలీవుడ్ చేతికి బ్రహ్మాస్త్రం దొరికినట్టేనా?




దక్షిణాది మార్కెట్ ని టార్గెట్ చేస్తూ తమ సినిమాలతో ఇక్కడ పాగా వేయాలని బాలీవుడ్ మేకర్స్ స్టార్స్ చాలా ఏళ్లుగా విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఆ ప్రయత్నాలకు బాహుబలి నీళ్లు చల్లింది. బాలీవుడ్ మేకర్స్ మన మార్కెట్ లో పాగా వేయాలని భావిస్తే అక్కడి మార్కెట్ ని మన వాళ్లు ఆక్రమించేశారు. బాహుబలి తరువాత విడుదలైన ప్రతీ సినిమా అక్కడ రికార్డు స్థాయి వసూళ్లని రాబడుతూ వసూళ్ల వర్షం కురిపిస్తున్నాయి. గత ఏడాది విడుదలైన బన్నీపుష్ప బాలీవుడ్ వర్గాలకు నిద్రలేని రాత్రేల్ని మిగిల్చి షాకిచ్చింది. దీని నుంచి తీరుకుని ఊపిరి పీల్చుకుందామని బాలీవుడ్ భావించే లోపే ట్రిపుల్ ఆర్ దాడి మొదలు పెట్టింది. ఈ మూవీ తరువాత విడుదలైన కేజీఎఫ్ 2 కోలుకోలేని దెబ్బకొట్టి బాలీవుడ్ క్రేజీ స్టార్ల రికార్డుల్ని తుడిపి పెట్టేసింది. ఎలాగైనా దీని నుంవచి బయటపడాలని దక్షిణాదిలో పాగా వేయాలని బాహుబలికి మించిన సినిమాని అందించాలని బాలీవుడ్ చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. భారీ తారగణంతో చేసిన కలంక్ మణికర్ణిక థగ్స్ ఆఫ్ హిందోస్తాన్ చిత్రాలు పెద్దగా ఆకట్టుకోలేక పోయాయి. వందల కోట్లు ఖర్చు చేసి భారీ తారాగణంతో చేసిన ఈ సినిమాలు భారీ నష్టాలని తెచ్చిపెట్టాయి. ఇక కరన్ జోహార్ సాజిద్ నదియా వాలా హీరూ జోహార్ అపూర్వ మెహతా కలిసి 130 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ పీరియాడిక్ డ్రామా భారీ డిజాస్టర్ గా నిలిచింది. మాధురీ దీక్షిత్ సంజయ్ దత్ అలియాభట్ సోనాక్షి సిన్హా వరుణ్ ధావన్ ఆదిత్య రాయ్ కపూర్ వంటి క్రేజీ నటులు నటించినా ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావాన్ని చూపించలేకపోయింది. ఇక అమీర్ ఖాన్ అమితాబ్ బచ్చన్ కలిసి నటించిన పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ థగ్స్ ఆఫ్ హిందోస్తాన్ .ప్రతిష్టాత్మక యష్ రాజ్ ఫిలింస్ 300 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ మూవీ డిజాస్టర్ కా బాప్ గా నిలిచి బాలీవుడ్ ఆశలని ఆవిరి చేసింది. బాహుబలిని మించిన సినిమాతో సౌత్తో పాటు యావత్ దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించాలని బాలీవుడ్ మేకర్స్ చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. దీంతో గత కొంత కాలంగా దక్షిణాదితో పాగావేసే బ్రహ్మాస్త్రం కోసం ఎదురుచూస్తున్న బాలీవుడ్ కు ఇప్పుడు బ్రహ్మాస్త్ర రూపంలో దొరికినట్టేనా అనే చర్చ జరుగుతోంది. రణ్ బీర్ కపూర్ అలియాభట్ అమితాబ్ బచ్చన్ నాగార్జున కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీని మూడు భాగాలుగా విడుదల చేస్తున్నారు. ముందు సెప్టెంబర్ 9న తొలి పార్ట్ విడుదల కాబోతోంది. ఇదే మంచి అదనుగా భావించిన బాలీవుడ్ ఈ మూవీతో దక్షిణాదిలో పాగావేయాలని ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగానే రాజమౌళిని దక్షిణాది భాషలకు సమర్పకుడిగా ఎంచుకున్నారు. ఈ మూవీ ప్రచారాన్ని బుధవారం దక్షిణాదిలో మొదలు పెట్టారు. శివ తత్వాన్ని ఆవిష్కిస్తూ తెరకెక్కిన పార్ట్ 1 సెంటిమెంట్ బలంగా వీస్తున్న ఈ నేపథ్యంలో బ్లాక్ బస్టర్ హిట్ గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది అనే చర్చ వినిపిస్తోంది. జూన్ 15న ఈ మూవీ ట్రైలర్ ని విడుదల చేయబోతున్నారు. సినిమా రిలీజ్ కు 80 రోజులు వున్న నేపథ్యంలో దక్షిణాదిలో భారీ స్థాయిలో రాజమౌళితో కలిసి ప్రచారం చేయబోతున్నారు. ఈ సినిమాలో నాగార్జున నటించడం... రాజమౌళి సమర్పకుడిగా వ్యవహరించడంతో ఈ సినిమాతో దక్షిణాదిలో బాలీవుడ్ పాగా వేయడం ఖాయం అంటున్నారు. ఇది ఎంత వరకు నిజం అన్నది తెలియాలంటే సెప్టెంబర్ 9 వరకు వేచి చూడాల్సిందే.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989